## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 సంచిక :180 గురువారం, జనవరి 30, 2025 ఎడిటర్: వేణుగోపాల్‌రెడ్డి పేజీలు : 8 వెల: రూ.2




# మహా విషాదం

### కుంభమేళాలో తొక్కిసలాట..

### 30 మంది మృతి, 60 మందికి గాయాలు

- మంగళవారం అర్ధరాత్రి దాటాక దుర్ఘటన
- మధ్యాహ్నం దాకా స్నానాల నిలిపివేత.. ఆ తర్వాత కొనసాగింపు
- దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోదీ
- నిర్వహణ సరిగా లేదంటూ విపక్షాల విసుర్లు

2లో

తెల్లవారుజామున మూడు గంటల సమయం.. బ్రహ్మ ముహూర్తంలో పుణ్యస్నానాలు చేసేందుకు 'సంగమ్ నోస్' ఘాట్ వద్ద వేచిచూస్తున్న లక్షలాది మంది భక్తులు.. ఒక్కసారిగా బారికేడ్లకు అటువైపు పెరిగిన భక్తుల రద్దీ.. వారంతా పక్కన కూర్చున్న వారిపై పడటంతో అంతా హాహాకారాలు.. ఏం జరిగిందో తెలియని పరిస్థితి.. పోలీసులు కిందపడినపోయిన 90 మందిని తాత్కాలిక సెంట్రల్ ఆస్పత్రికి తరలించారు. వారిలో 30 మంది ప్రాణాలు వదిలారు. 60 మంది గాయపడ్డారు. అత్యంత పవిత్రమైన మౌని అమావాస్య రోజు భక్తిశ్రద్ధలతో పుణ్యస్నానాలు ఆచరిద్దామని మహాకుంభమేళాకు వచ్చిన కొందరు భక్తులు అనూహ్యంగా జరిగిన తొక్కిసలాటకు బలవటం విషాదాన్ని మిగిల్చింది. స్నానఘట్టాల్లో భక్తకోటి శరణుఘోషకు బదులు మృత్యుఘోష వినిపించింది.



# 10లోగా పర్యాటక పాలసీ

- బహుళజాతి కంపెనీల పెట్టుబడులను ఆకర్షించేలా రూపొందించండి
- టూరిజం శాఖపై సమీక్షలో అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం
- వివిధ రాష్ట్రాల్లో, దేశాల్లో విధానాలపై అధ్యయనం చేయండి
- కవ్వాల్, అమ్రాబాద్‌లలో సఫారీ టూరిజం..
- మేడారం-రామప్ప-లక్నవరం సర్క్యూట్.. సాగర్, శ్రీశైలం బ్యాక్ వాటర్‌లో బోట్ హౌస్‌లు
- టీటీడీ తరహాలో యాదగిరిగుట్ట బోర్డు సత్వరం ఏర్పాటు చేయాలని ఆదేశం

హైదరాబాద్: రాష్ట్రానికి సంబంధించి సమగ్ర పర్యాటక విధానాన్ని ఫిబ్రవరి పదో తేదీలోగా సిద్ధం చేయాలని పర్యాటక శాఖ అధికారులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. రాష్ట్రంలోని పర్యాటక ప్రదేశాలు, అభయారణ్యాలు, ఆలయాలను ప్రాతిపదికగా చేసుకొని పాలసీని రూపొందించాలని సూచించారు. బుధవారం రాత్రి క్యాంపు కార్యాలయంలో సీఎం ఈ అంశంపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. వివిధ రాష్ట్రాలు, దేశాల్లో అనుసరిస్తున్న పర్యాటక పాలసీలపై అధ్యయనం చేసి, అనుసరించదగ్గ అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని సీఎం సూచించారు. రాష్ట్రానికి దేశీ, విదేశీ పర్యాటకులు వచ్చేలా చూడాలన్నారు. పర్యాటక రంగంలో బహుళ జాతి కంపెనీల పెట్టుబడులను ఆకర్షించేలా పాలసీ ఉండాలని, దీనితో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో వసతులు ఏర్పడి, పర్యాటకులను ఆకట్టుకోవటానికి వీలవుతుందని స్పష్టం చేశారు.

**పర్యాటక ఆదాయం పెరగాలి**

కవ్వాల్, అమ్రాబాద్ పులుల అభయారణ్యాలను సఫారీ టూరిజానికి అనువుగా తీర్చిదిద్దాలని అధికారులను సీఎం

(మిగతా 2వ పేజీలో)

# రేపటి నుంచే వాట్సాప్ ద్వారా సేవలు



- రేపు వాట్సాప్ గవర్నెన్స్ సేవలు ప్రారంభించనున్న మంత్రి లోకేశ్
- మొదటి దఫాలో పౌరులకు అందుబాటులోకి వివిధ రకాల సేవలు
- చంద్రబాబు సమీక్ష.. గతేడాది మెటాతో ఒప్పందం

వాట్సాప్ గవర్నెన్స్‌పై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో వాట్సాప్ గవర్నెన్స్ సేవలను ప్రభుత్వం రేపటి నుంచి అందుబాటులోకి తీసుకురానున్న నేపథ్యంలో సీఎం సమీక్షించారు. రేపు (జనవరి 30) వాట్సాప్ గవర్నెన్స్ సేవలను ఐటీ, విద్యా శాఖా మంత్రి నారా లోకేశ్ అధికారికంగా ప్రారంభించనున్నారు. ఈ సమీక్షలో సీఎస్ కె.విజయానంద్‌తో పాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. మొదటి విడతగా పౌరులకు 161 రకాల సేవలను ప్రభుత్వం వాట్సాప్ ద్వారా అందించనుంది. ఈ మేరకు సీఎం చంద్రబాబుకు అధికారులు ప్రజంటేషన్ ఇచ్చారు. వాట్సాప్ ద్వారా సేవలను పొందాలనుకునే వారు ఏ విధంగా ఆప్షన్‌లను ఎంచుకుంటారనే దానిపై సీఎంకు అధికారులు వివరించారు. రెండవ విడతలో మరిన్ని సేవలను ప్రభుత్వం అందుబాటులోకి తీసుకురానుంది. మొదటి విడతలో భాగంగా దేవాదాయ, ఎనర్జీ, ఏపీఎస్ ఆర్టీసీ, రెవెన్యూ, అన్న క్యాంటీన్, సీఎంఆర్‌ఎఫ్, మున్సిపల్ వంటి వివిధ శాఖల్లో సుమారు 161 రకాల సేవలను ప్రవేశపెట్టనుంది. దేశంలోనే మొదటిసారి వాట్సాప్ గవర్నెన్స్ విధానాన్ని రాష్ట్రంలో ప్రవేశ పెడుతున్నామని, ధృవపత్రాల కోసం పౌరులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే విధానానికి ఇక స్వస్తి పలకనున్నామని ముఖ్యమంత్రి అన్నారు. అదే విధంగా పౌరుల సమాచారం సైబర్ నేరగాళ్ల చేతికి చిక్కకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉందని, ఆ దిశగా అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఫోరెన్సిక్, సైబర్ సెక్యూరిటీని బలోపేతం చేయాలని సూచించారు. వాట్సాప్ ద్వారా సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం గతేడాది అక్టోబర్ 22న మెటాతో ఒప్పందం చేసుకుంది. ఆంధ్రప్రదేశ్‌ను డిజిటల్ టెక్నాలజీ వినియోగంలో అగ్రగామిగా మార్చే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తున్న తరుణంలో పాలన, ప్రభుత్వ సేవలను పౌరులకు వేగవంతంగా అందజేయడానికి ఈ విధానం సులభతరం కానుంది.




# ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ విడుదల

హైదరాబాద్ : తెలంగాణలో గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. ఫిబ్రవరి 3వ తేదీన నోటిఫికేషన్, 27వ తేదీన పోలింగ్ నిర్వహించాలని ఎన్నికల సంఘం నిర్ణయించింది. తెలంగాణలో రెండు టీచర్స్, ఒక పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోసం షెడ్యూల్ విడుదల చేసింది ఈసీ. మెదక్-నిజామాబాద్-అదిలాబాద్ పట్టభద్రుల స్థానానికి జీవన్ రెడ్డి, టీచర్స్ ఎమ్మెల్సీకి రఘోత్తం రెడ్డి, వరంగల్-ఖమ్మం-నల్గొండ టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాలకు నర్సిరెడ్డి పదవీ కాలం త్వరలో ముగియనున్న సంగతి తెలిసిందే.

# రేవంత్‌కు బండి సంజయ్ బహిరంగ లేఖ

### రేషన్ కార్డులపై, రేషన్ షాపుల వద్ద ప్రధాని మోదీ ఫోటో పెట్టాలని డిమాండ్

హైదరాబాద్: ప్రధాని నరేంద్ర మోదీ ఫోటో విషయమై కాంగ్రెస్, బీజేపీ నేతల మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. తెలంగాణలో రేషన్ కార్డులపై, రేషన్ షాపుల వద్ద ప్రధాని మోదీ ఫోటో పెట్టాలని డిమాండ్ చేస్తూ తాజాగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కేంద్రమంత్రి బండి సంజయ్ లేఖ రాశారు. దీంతో, మరోసారి రాజకీయం ఆసక్తికరంగా మారింది. కేంద్రమంత్రి బండి సంజయ్.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. ఈ సందర్భంగా లేఖలో?..'తెలంగాణలో రేషన్‌కార్డులపై, రేషన్ షాపుల వద్ద ప్రధాని మోదీ ఫోటో పెట్టాలని డిమాండ్ చేశారు. అలాగే, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం పేరును కొనసాగించాలని కోరారు. ఇదే సమయంలో రాష్ట్రంలో

(మిగతా 2వ పేజీలో)







### అసర్ నివేదికతో విద్యావ్యవస్థలో విధ్వంసం బయటపడింది: మంత్రి నారా లోకేశ్

- దేశంలోని విద్యా ప్రమాణాలపై అసర్ నివేదిక
- 2022-24 మధ్య ఏపీలో విద్యా ప్రమాణాలు దిగజారాయన్న అసర్
- జగన్ పై మంత్రి నారా లోకేశ్ విమర్శనాస్త్రాలు

# మహా విషాదం



మహాకుంభ్ నగర్: అత్యంత పవిత్రమైన మౌని అమావాస్య రోజు భక్తిశ్రద్ధలతో పుణ్యస్నానాలు ఆచరిద్దామని మహాకుంభమేళాకు వచ్చిన కొందరు భక్తులు అనూహ్యంగా జరిగిన తొక్కిసలాట(%ఝఎ-జూవసవ%)కు బలయ్యారు. గత కొద్దిరోజులుగా అశేష జనవాహినితో జనసంద్రమైన ప్రయాగ్‌రాజ్(%ూతీఝఋస్త్రతీఝఱ%) మహాకుంభమేళా(%మీఝష్ట్రఝ ఖబఎఎష్ట వీవశ్రీఝ%) స్నానఘట్టంతో భక్తకోటి శరణఘోషకు బదులు మరణమృదంగం వినిపించింది. మంగళవారం అర్ధరాత్రిదాటాక 1%-%2 గంటల ప్రాంతంలో త్రివేణి సంగమ స్థలి సమీపంలో జరిగిన తొక్కిసలాటలో 30 మంది భక్తులు ప్రాణాలు కోల్పోయారు. 60 మంది గాయపడ్డారు. దీంతో కొద్దిసేపు పుణ్యస్నానాల క్రతువును మధ్యాహ్నందాకా ఆపేశారు. మృతుల్లో కర్ణాటక, అస్సాం, గుజరాత్ నుంచి వచ్చిన భక్తులున్నారు. మౌని అమావాస్య రోజు ఒక్కరోజే 10 కోట్లమంది భక్తులు రావొచ్చన్న ముందస్తు అంచనాతో యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం అత్యంత పటిష్ట ఏర్పాట్లుచేసినా అపశృతి చోటుచేసుకోవడంతో అక్కడ అంతా విషాదం అలుముకుంది. 30 మంది మృతుల్లో 25 మందిని గుర్తించారు. వారిలో నలుగురు కర్ణాటక వాసులున్నారు. అస్సాం, గుజరాత్ నుంచి చెరో భక్తుడిని గుర్తించారు. గాయపడిన వారిలో 36 మందికి ఇంకా చికిత్స కొనసాగుతోంది. మిగతా వారిని డిశ్చార్జ్‌చేశారు.

### అంతా గందరగోళం, హాహాకారాలు

తెల్లవారుజామున మూడుగంటలకు బ్రహ్మ ముహూర్తంలో స్నానాలు చేయడానికి లక్షలాది మంది భక్తులు త్రివేణి సంగమ స్థలిలోని సంగమ్ నోస్ ఘాట్ వద్ద కూర్చుని వేచి చూస్తుండగా ఒంటిగంట దాటాక బ్యారికేడ్లకు అటువైపుగా ఉన్న భక్తులు కిటకిట ఎక్కువ కావడంతో ఇటువైపు దూకారు. ఎక్కివస్తున్న, నెడుతున్న జనం ధాటికి బ్యారికేడ్లు విరిగిపోయాయి. దీంతో కూర్చున్న వారిపై అటువైపు నిల్చున్న భక్తులు పడ్డారు. వారిపై పక్కనున్న వాళ్లు పడటంతో కిందనున్న వాళ్లు ఊపిరాడక చనిపోయారు. అప్పటికే అక్కడ ఉన్న పోలీసులు వెంటనే అప్రమత్తమై పరిస్థితిని అదుపులోకి తెచ్చే ప్రయత్నంచేసినా కోట్లాది జనం కావడంతో అది వెంటనే సాధ్యపడలేదు. కిందపడిన దాదాపు 90 మంది భక్తులను పోలీసులు ఆ జనం మధ్యే భుజాలపై ఎత్తుకుని, అంబులెన్సుల్లోకి ఎక్కించి మేళా ప్రాంగణంలోనే ఏర్పాటుచేసిన తాత్కాలిక సెంట్రల్ ఆస్పత్రికి తరలించారు. అయినాసరే వారిలో 30 మంది చనిపోయారని మహాకుంభ్ డీఐజీ వైభవ్ కృష్ణ ప్రకటించారు. తొక్కిసలాట కారణంగా వెంటనే పుణ్యస్నానాలను పోలీసులు, సహాయక సిబ్బంది ఆపేశారు. పరిస్థితి అదుపులోకి వచ్చిందని నిర్ధారించుకున్నాక మధ్యాహ్నం రెండున్నర గంటలకు 13 అఖాడాల అమృత్ స్నాన్‌తోపాటు భక్తుల పుణ్యస్నానాలకు అనుమతి ఇచ్చారు.

### జనం మధ్య చిక్కుకున్న అంబులెన్సులు

భయంతో భక్తులు చిందరవందరగా పరుగెత్తడంతో బ్యాగులను వెంటేసుకొచ్చిన కొందరు వాటిని అక్కడే పడేశారు. అవి తగిలి ఇంకొందరు పడ్డారు. చెత్త కోసం ఏర్పాటుచేసిన ఇనుప చెత్త డబ్బాలు తగిలి చాలా మంది పడ్డారని ప్రత్యక్ష సాక్షులు చెప్పారు. తొక్కిసలాటలో కిందపడి స్పృహకోల్పోయిన భక్తులను వెంటనే అంబులెన్సుల్లో ఎక్కించినా జనం మధ్యలో ముందుకు కదల్లేక అవి చాలాసేపు అక్కడే ఆగిపోయాయి. పోలీసులు రంగంలోకి దిగి ఎట్టకేలకు వాటికి దారి కల్పించారు. వీఐపీల కోసం కొంత మేర స్థలాన్ని వదిలేయడంతో పక్కన రద్దీ పెరుగుతోంది. ఇకపై వీఐపీ ప్రోటోకాల్ పేరిట జనాన్ని పక్కకు నెట్టేసే విధానాన్ని పాటించబోమని అక్కడి అధికారి ఒకరు చెప్పారు. సాధారణ భక్తులు, అఖాడాల కోసం వేర్వేరుగా ఏర్పాటుచేసిన వరసలు, బ్యారికేడ్ల వద్ద ఘటన జరిగిందని అధికారి పేర్కొన్నారు. కుప్పలుగా భక్తుల దుస్తులు, దుప్పట్లు, బ్యాగులు, చెప్పులు పడి తొక్కిసలాట ప్రాంతం చిందరవందరగా తయారైంది. స్పృహ కోల్పోయిన తమ వారిని తట్టిలేపేందుకు ప్రయత్నిస్తున్న కుటుంబ సభ్యులతో ఆప్రాంతంలో ఒక్కసారిగా నిర్వేదం నెలకొంది. "కర్ణాటక నుంచి మేం 60 మంది బృందంగా వచ్చాం. అన్ని వైపుల నుంచి తోశారు. తప్పించుకునే ఆస్కారం లేకుండాపోయింది" అని కర్ణాటక నుంచి వచ్చిన సరోజిని అనే భక్తురాలు ఏడుస్తూ చెప్పారు. "బ్రహ్మముహూర్తంలో స్నానం చేద్దామని కూర్చుని, పడుకుని వేచిచూస్తున్న వారిపైకి వెనక నుంచి ఒక్కసారిగా జనం మీదపడ్డారు. దాంతో తొక్కిసలాట జరిగింది" అని అస్సాం నుంచి వచ్చిన బాదామా దేవి చెప్పారు. ఇలా జరగాలని గంగమ్మ తలచిందేమో అని జార?ండ్‌లోని పలాము నుంచి వచ్చిన రామ్ సుమిరాన్ అనే భక్తుడు అన్నాడు. తొక్కిసలాటకు ముందే ఏదైనా ఉపద్రవం జరగొచ్చని ఊహించిన ప్రయాగ్‌రాజ్ డివిజనల్ కమిషనర్ విజయ్ విశ్వాస్ పంత్ మాట్లాడుతున్న వీడియో ఇప్పుడు వైరల్‌గా మారింది. ఘాట్ వద్ద కూర్చుని వేచిచూస్తున్న భక్తులకు ఆయన "లేవండి. లేవండి. త్వరగా స్నానంచేసి వెళ్లపొండి. వెనక నుంచి ఊహించనంత మంది జనం వచ్చేస్తున్నారు" అని ఆయన అక్కడి భక్తులకు ముందే హెచ్చరిస్తుండటం ఆ వీడియోలో ఉంది. "భక్తుల్లో పోకిరీలూ ఉన్నారు. చిన్నారులు ఉన్నారన్న ఇంగితజ్ఞానం లేకుండా నవ్వుతూ మమ్మల్ని తోసేశారు. తొక్కిసలాటలో మా పిల్లలు గాయపడ్డారు" అని ఆస్పత్రిలో ఉన్న ఒక మహిళ తెలిపింది. ఐ

### విచారం వ్యక్తం చేసిన ప్రముఖులు

ఘటన జరిగిన విషయం తెల్సి వెంటనే ప్రధాని మోదీ సీఎం యోగికి ఉదయం, మధ్యాహ్నం నాలుగైదు సార్లు ఫోన్‌చేసి తాజా పరిస్థితిపై వాకబు చేశారు. భక్తుల మరణంపై దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. "మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సంతాపం. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలి" అని మోదీ అన్నారు. రాష్ట్రపతి ముర్మ్ము సైతం దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. బుధవారం ఒక్కరోజే 7.5 కోట్ల మంది పుణ్యస్నానాలు చేసినట్లు ప్రాథమిక సమాచారం. ప్రయాగ్‌రాజ్‌లో బుధవారమే దాదాపు 10 కోట్ల మంది జనం వచ్చేశారని వారు బయటికెళ్లేదాకా కొత్తవారిని అనుమతించొద్దని సీఎం యోగి అధికారులను ఆదేశించారు. సంగమ్ నోస్ ఘాట్ వైపు వెళ్లొద్దని భక్తులకు యోగి విజ్ఞప్తిచేశారు. ప్రయాగ్‌రాజ్‌కు దారితీసే మార్గాలను మూసేసినట్లు తెలుస్తోంది. వెనక్కి వచ్చే భక్తుల కోసం రైల్వేశాఖ అదనపు రైళ్లను నడపనుంది.

### ముగ్గురు సభ్యులతో జుడీషియల్ కమిషన్

ఘటనకు కారణాలను తెల్సుకునేందుకు జస్టిస్ హార్ష్ కుమార్, మాజీ డీజీ వీకే గుప్తా, రిటైర్డ్ ఐఏఎస్ వీకే సింగ్‌లతో యోగి ప్రభుత్వం ఒక జుడీషయల్ కమిషన్‌ను నియమించింది. మృతుల కుటుంబాలకు సీఎం యోగి తలో రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. గురువారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీ స్వయంగా ఘటనాస్థలికి వచ్చి సమీక్ష జరపనున్నారు.

### దుమ్మెత్తి పోసిన విపక్షాలు

నిర్వహణ లోపాలు, వీఐపీల స్నానాల మీదే అధికారుల ధ్యాస, ఘనంగా నిర్వహిస్తున్నామని అతి ప్రచార ఆర్భాటాలతో తొక్కిసలాట జరిగిందని విపక్షాలు యోగి, మోదీ ప్రభుత్వాలపై దుమ్మెత్తిపోశాయి. "వీఐపీ సంస్కృతి వదిలేయండి. సాధారణ భక్తులను పట్టించుకోండి. ప్రచారంపై దృష్టిపెట్టి పటిష్ట భద్రతను గాలికొదిలేయడం వల్లే తొక్కిసలాట జరిగింది" అని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎస్పీ, టీఎంసీ, శివసేన(యూబీటీ), బీఎస్పీ పార్టీలు యోగి, మోదీ సర్కార్‌పై విమర్శలు గుప్పించాయి.

# అసర్ నివేదికతో విద్యావ్యవస్థలో విధ్వంసం బయటపడింది: మంత్రి నారా లోకేశ్

### 2022-24 మధ్య ఏపీలో విద్యా ప్రమాణాలు దిగజారాయన్న అసర్

### జగన్ పై మంత్రి నారా లోకేశ్ విమర్శనాస్త్రాలు



దేశంలోని విద్యా ప్రమాణాలపై యాన్యువల్ స్టేటస్ ఆఫ్ ఎడ్యుకేషన్ రిపోర్ట్ (%ూూజు=%-అసర్) వెలువడడం తెలిసిందే. 2022-24 మధ్య కాలంలో ఏపీలో విద్యా ప్రమాణాలు దిగజారాయని అసర్ స్పష్టం చేసింది. దీనిపై ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ స్పందించారు. జాతీయ సర్వే సంస్థ అసర్ నివేదికతో జగన్ రెడ్డి గారి పాలనలో ప్రభుత్వ విద్యా వ్యవస్థలో జరిగిన విధ్వంసం బయటపడిందని తెలిపారు. ఆయన ప్రచారానికి మేనమామ, వాస్తవానికి కంసమామ అని మరోసారి రుజువైందని ఎద్దేవా చేశారు. పబ్లిసిటీ కోసం వందల కోట్లు ఖర్చు చేశారే తప్ప విద్యా ప్రమాణాలు పెంచే కనీస చర్యలు తీసుకోలేదని తేటతెల్లం అయ్యిందని లోకేశ్ విమర్శించారు. 2018లో నాటి టీడీపీ హయాంలో మెరుగ్గా ఉన్న ప్రభుత్వ విద్యా ప్రమాణాలు వైసీపీ పాలనలో ఎలా దిగజారాయో అసర్ నివేదికలో స్పష్టంగా వెల్లడించింది. అడ్డగోలు జీవోలు తీసుకొచ్చి ప్రభుత్వ పాఠశాలల మూసివేత, అక్షరాలు, అంకెలు గుర్తుపట్టలేని స్థితిలో విద్యార్థులు, తగ్గిన హాజరు శాతం, తాగునీరు, మరుగుదొడ్లు లాంటి కనీస మౌలిక సదుపాయాలు లేకపోవడం... ఇలా అనేక అంశాలు గత ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణిని ఎండగడుతున్నాయి. ఎనిమిదో తరగతి విద్యార్థుల్లో దాదాపు సగం మంది రెండో తరగతి పుస్తకాలు సరిగా చదవలేని పరిస్థితి నెలకొంది. విధ్వంసానికి గురైన విద్యా వ్యవస్థను గాడిన పెట్టేందుకు గత ఏడు నెలలుగా అనేక చర్యలు తీసుకున్నాను. నిరంతరం అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహిస్తూ, క్షేత్రస్థాయిలో ఉన్న వాస్తవాలు తెలుసుకుంటూ అనేక మార్పులకు నాంది పలికాను. ప్రభుత్వ విద్యావ్యవస్థలో ఎంత మంది విద్యార్థులు చదువుతున్నారు అని పక్కా లెక్కలు తీయడం దగ్గర మొదలుపెట్టి... మారుతున్న కాలానికి తగ్గట్టుగా పాఠ్యప్రణాళిక సిద్ధం చేయడం, విలువలతో కూడిన విద్య, విద్యార్థులను క్రీడలతో సహా ఇతర రంగాల్లో ప్రోత్సహించే గైడెన్స్ ఇవ్వడం, కనీస మౌలికవసతులు కల్పించడం, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించడం వరకూ అనేక అంశాలపై దృష్టి పెట్టి పనిచేస్తున్నాం. త్వరలోనే ప్రభుత్వ విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకొచ్చే విధంగా ఆంధ్రప్రదేశ్ మోడల్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ రూపొందించి ప్రజలు, విద్యావేత్తల అభిప్రాయాలు తెలుసుకోబోతున్నాం" అని మంత్రి నారా లోకేశ్ వివరించారు.

# 10లోగా పర్యాటక పాలసీ

ఆదేశించారు. "మేడారం, రామప్ప దేవాలయం, లక్నవరాలను సర్క్యూట్‌గా తీర్చిదిద్దాలి. నాగార్జునసాగర్, శ్రీశైలం బ్యాక్ వాటర్‌లో కేరళ తరహాలో బోట్‌హౌస్‌లతో పర్యాటకుల సంఖ్య పెరిగేలా చూడాలి. రాష్ట్రంలోని బౌద్ధ పర్యాటక ప్రదేశాలను కలుపుతూ బౌద్ధ సర్క్యూట్ ఏర్పాటు చేయాలి. సమ్మక్క%-%సారలమ్మ జాతరకు పెద్ద సంఖ్యలో వచ్చే భక్తులు సమీపంలోని పర్యాటక ప్రదేశాలను సందర్శించేలా ప్రణాళికలు రూపొందించాలి.."అని సూచించారు. హైదరాబాద్ నగరంలోని ఎన్టీఆర్ గార్డెన్, సంజీవయ్య పార్క్, ఇందిరా పార్క్‌లను కలుపుతూ స్కైవాక్, సర్క్యూట్‌ను అభివృద్ధి చేయాలన్నారు. అనంతగిరితోపాటు ఇతర పర్యాటక ప్రాంతాల్లో వసతులు మెరుగుపర్చాలని చెప్పారు. పరిశ్రమలు, ఇతర రంగాల నుంచి వచ్చే ఆదాయమే కాకుండా పర్యాటక రంగం నుంచీ ఆదాయం పెరిగితేనే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ మరో దశకు చేరుకుంటుందని స్పష్టం చేశారు. సమీక్షలో మంత్రి మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర పర్యాటకాభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేశ్‌రెడ్డి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

### టీటీడీ తరహాలో యాదగిరిగుట్ట దేవస్థానం బోర్డు

తిరుమల తిరుపతి దేవస్థానం(టీటీడీ) తరహాలో యాదగిరిగుట్ట దేవస్థానం బోర్డును సత్వరం ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టాలని దేవాదాయశాఖ అధికారులను సీఎం ఆదేశించారు. ధర్మకర్తల మండలి ఏర్పాటుకు రూపొందించిన ముసాయిదాలో పలు మార్పులను సూచించారు. యాదగిరిగుట్ట ఆలయం సమీపంలో రాజకీయాలకు తావులేకుండా, ఆలయ పవిత్రతకు భంగం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. దీనితోపాటు ఆలయం తరపున చేపట్టాల్సిన పలు ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలపై పలు సూచనలు చేశారు.

# రేవంత్‌కు బండి సంజయ్ బహిరంగ లేఖ

అర్హులకు రైతు భరోసా, ఆత్మీయ భరోసా, ఇండ్లు, రేషన్ కార్డులు మంజూరు చేయాలన్నారు. జనవరి 26 నుంచి అమలు చేసిన నాలుగు పథకాలు.. రాష్ట్రంలో మూడు శాతం మందికి కూడా చేరలేదని తెలిపారు. అలాగే, 70 లక్షల మంది రైతుల ఖాతాల్లో వేస్తామని చెప్పిన రైతు భరోసా ఎక్కడ? అని ప్రశ్నించారు. 10లక్షల మంది రైతు కూలీల కుటుంబాలకు ఇస్తామని చెప్పిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఎప్పుడు



ఇస్తారు?. కొత్తగా ఇస్తామని చెప్పిన 40 లక్షల కుటుంబాలకు రేషన్ కార్డులు, సన్నబియ్యం ఎప్పుడు ఇస్తారని ప్రశ్నించారు. ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటీ అమలు చేయలేకపోయారని లేఖలో పేర్కొన్నారు.

### సీఎం రేవంత్ రెడ్డి కి కేంద్రమంత్రి బండి సంజయ్ బహిరంగ లేఖ

ఇదిలా ఉండగా.. అంతకుముందు ఇందిరమ్మ ఇళ్లపై బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద మంజూరు చేసే ఇళ్లకు ఇందిరమ్మ పేరు పెడతామంటే ఒక్క పైసా కూడా కేంద్రం నుంచి ఇచ్చే ప్రసక్తి లేదన్నారు. మోదీ సర్కారు మంజూరు చేసే ఇళ్లకు ఇందిరమ్మ పేరు ఎలా పెడతారని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన ప్రశ్నించారు. రేషన్ కార్డులపై ప్రధాని ఫోటో కచ్చితంగా పెట్టాలని, లేదంటే రాష్ట్రానికి ఉచిత బియ్యం సరఫరా నిలిపివేస్తామని చెప్పారు. అవసరమైతే కేంద్రమే పేదలకు ఉచిత బియ్యం పంపిణీపై ఆలోచిస్తుందన్నారు. ఇదే సమయంలో కాంగ్రెస్ సర్కార్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతి, అక్రమాల బాటలో నడుస్తోందని ఆరోపించారు. ఫాంహౌస్, ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం, డ్రగ్స్ కేసులన్నీ మరుగునపడ్డాయని విమర్శించారు. ఫార్ములా-ఈ రేస్ కేసులో కేటీఆర్ అరెస్టుకు అన్ని ఆధారాలున్నాయని సీఎం చెప్పిన తర్వాత కూడా ఎందుకు అరెస్టు చేయడం లేదని ప్రశ్నించారు. దీంతో, తెలంగాణలో మరోసారి రాజకీయం హాట్ టాపిక్‌గా మారింది.

# ఆప్‌ను ప్రజలు క్షమించరు

### యమున నదిలో విషం కలుపుతూ ఉన్నారని అనడం దారుణం: మోదీ

### తనతోపాటు దౌత్యవేత్తలు, జడ్జీలు ఈ నీటిని తాగుతున్నారని వెల్లడి



న్యూఢిల్లీ: యమున నదిలో విషం కలుపుతున్నారంటూ ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ చేసిన ఆరోపణలపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తప్పదని తేలడంతో ఆప్ నాయకులు మతితప్పి నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. బుధవారం ఢిల్లీలోని కర్తార్ నగర్‌లో అసెంబ్లీ ఎన్నికల ప్రచార సభలో ప్రధాని మోదీ ప్రసంగించారు. ఆప్ నాయకులకు, చార్లెస్ శోభారాజ్‌కు మధ్య పెద్ద తేడా లేదని అన్నారు. పైకి అమాయకంగా కనిపిస్తూ ప్రజల సొమ్మును దోచుకోవడంలో వారు ఆరితేరిపోయారని దుయ్యబట్టారు. "వేల కోట్ల రూపాయలు కొల్లగొట్టినవారు, అద్దాల మేడల్లో నివసిస్తున్నవారు పేదల సంక్షేమాన్ని ఏనాడూ పట్టించుకోలేదు. ఓటమి భయంతో అబద్ధాలు ప్రచారం చేస్తున్నారు. ఢిల్లీలో యమున నదిని ప్రక్షాళన చేస్తామని హామీ ఇచ్చి రెండుసార్లు అధికారంలోకి వచ్చిన ఆమ్ ఆద్మీ పార్టీ ఇప్పుడు దగాకోరు మాటలు చెబుతోంది. యమునా నదిని శుభ్రం చేస్తామని హామీ ఇస్తే ఓట్లు రావని అంటోంది. ఇది నిజంగా సిగ్గుచేటు. ప్రజలకు పరిశుభ్రమైన నీరు దొరకడం ఆమ్ ఆద్మీ పార్టీకి ఇష్టంలేదు. ఢిల్లీలోని పూర్వాంచల్ ప్రజలు మురికికూపంలోనే ఛాత్ పూజలు చేసుకోవాలని కోరుకుంటోంది. ఆమ్ ఆద్మీ పార్టీ దేశ చరిత్రలో అతిపెద్ద పాపం చేసింది. ఈ పాపాన్ని దేశ ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేరు. మాజీ ముఖ్యమంత్రి(అరవింద్ కేజ్రీవాల్) హరియాణా ప్రజలపై నిందలు వేశారు. యమునా నదిలో విషం కలిపారని అన్నారు. హరియాణాలో ఉన్నది మనుషులు కాదా? వారికి ఢిల్లీలో కుటుంబ సభ్యులు, బంధువులు లేరా? సొంత మనుషులు చావాలని నదిలో విషం కలుపుతారా? యమున నదిలో హరియాణా నుంచి వస్తున్న నీటినే నాతోపాటు ఢిల్లీ ప్రజలు, దౌత్యవేత్తలు, న్యాయమూర్తులు కూడా తాగుతున్నారు. హరియాణాలోని బీజేపీ ప్రభుత్వం నదిలో విషం కలిపి నాకు హాని కలిగిస్తుందని ఎవరైనా అనుకుంటారా? ఆప్ నాయకులు అసలేం మాట్లాడుతున్నారు? తప్పులను క్షమించే గుణం మన భారతీయుల్లో ఉంది. కానీ, ఉద్దేశపూర్వకంగా పాపాలు చేస్తే ఎవరూ క్షమించరు. ఆప్ పాపాత్ములను మన్నించే ప్రసక్తే లేదు"అని మోదీ అన్నారు.






## ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి తండ్రి నాగిరెడ్డి వర్ధంతి సందర్భంగా నివాళులు

జనసముద్రంన్యూస్, జనవరి 29, మాచర్ల.

మాచర్ల నియోజక వర్గ శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి తండ్రి అయిన మాజీ శాసన సభ్యులు జూలకంటి నాగిరెడ్డి వర్ధంతి సందర్భంగా ఎన్డీయే కూటమి నేతలు ఘనంగా నివాళిర్పించారు. మాచర్ల పట్టణ టీడీపి అధ్యక్షులు కొమెర దుర్గారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బిజెపి సురేష్ , కొమెర అనంతరములు, 81వ బూత్ ఇన్చార్జి కొమెర శివ, 63వ బూత్ ఇన్చార్జి షేక్ జాని భాష, 57వ బూత్ ఇన్చార్జి కొమెర శ్రీను, 82వ బూత్ ఇన్చార్జి నార్ల రాములు, 67వ బూత్ ఇన్చార్జి మాచర్ల బాబు, 68వ బూత్ ఇన్చార్జి కంభంపాటి దానం బాబు, 89వ బూత్ ఇన్చార్జి దేరంగుల పెద్ద దసరయ్య, యూనిట్ ఇన్చార్జి మంజుల వెంకటేశ్వర్లు , బత్తుల కుమార్, వేముల బాలస్వామి, టీడీపి సీనియర్ నాయకులు చల్లా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.




## మొక్క జొన్న విత్తన ఉత్పత్తి దారులుకి ఒప్పంద పత్రాలు తప్పనిసరి

దొనకొండ జనవరి 29 జన సముద్రం: మండలంలోఈ సంవత్సరం రబీ పంట కాలంలో మొక్క జొన్న విత్తనాలు ఉత్పత్తి చేసే ప్రతి రైతు కంపెనీ లతో ఒప్పందం చేసుకొని అగ్రిమెంట్ కాపీ తీసుకోవాలని మండల వ్యవసాయధికారి ఎన్ లక్ష్మీనారాయణ కోరారు. ఈ రోజు పొలం పిలుస్తోంది కార్యక్రమం లో భాగంగా కొచర్ల కోట రైతు సేవా కేంద్రం పరిధిలోని రైతు లతో నిర్వహించిన సమావేశం లో మాట్లాడుతూ మండలం లో సుమారు 100 ఎకరాల్లో పలు కంపెనీ ల మొక్క జొన్న విత్తనోత్పత్తి కోసం నాటా రని రైతులు తప్పని సరిగా వారితో ఒప్పందం చేసుకొని అగ్రిమెంట్ కాపీ తీస్కొని భద్ర పరచుకోవాలని కోరారు. లేనిచో భవిష్యత్ లో వచ్చే పరిణామాలకి వారే పూర్తి భాద్యత వహించు కోవలసి వస్తుందని హెచ్చరించారు. తక్కువ కాలం లోనే ఎక్కువ దిగుబడి, ఎక్కువ ధర ఇస్తామని నోటి మాటలను నమ్మవద్దని, ఏ విషయమైనా అగ్రిమెంట్ బాండ్ లో వ్రాత పూర్వకంగా ఇవ్వాలని కంపెనీ వాళ్ళతో మాట్లాడు కోవాలని సూచించారు. తర్వాత బసిరెడ్డిపల్లి, సిద్దయపాలెం, కొచర్ల కోట గ్రామాల్లో సాగులో వున్న మొక్కజొన్న, మినుములు, మిరప పంటలని రైతులతో కలిసి పరిశీలించి వారడిగిన సమస్యలకి సలహాలిచ్చారు. ఈ కార్యక్రమం లో ఆయా గ్రామాల రైతులు, గ్రామ వ్యవసాయ సహాయకులు డి. ఈశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ లక్ష్మి చెన్నకేశవ అధ్యక్షులుగా భవనారి.

జనసముద్రం న్యూస్ మాచర్ల జనవరి 29.



వాసవి క్లబ్ లక్ష్మి చెన్నకేశవ మాచర్ల అధ్యక్షులుగా రిటైర్డ్ ప్రొఫెసర్, డా.భవనారి సత్యనారాయణను నియమిస్తూ వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డిస్టిక్ 204ఏ గవర్నర్ మునగాల చిరంజీవి నియామక ఉత్తర్వులు జారీ చేశారు. కార్యదర్శిగా భవనారి జయలక్ష్మి, కోశాధికారిగా ఓరుగంటీ అనంతలక్ష్మిని నియమించినట్లు పేర్కొన్నారు. వీరి పదవి కాలం జనవరి ఒకటి నుండి డిసెంబర్ 31 వరకు ఉంటుందన్నారు. మాచర్ల పరిసర గ్రామాల్లో సేవ కార్యక్రమాలు విస్తృతంగా చేయాలని కోరారు. ఉచిత నేత్ర వైద్య శిబిరాలు, రక్తదానం శిబిరాలు, మొక్కలు నాటడం, ప్రభుత్వ పాఠశాలలో నోట్ బుక్స్ పంపిణీ కార్యక్రమాలు చేయాలని కోరారు. గురువారం జాతిపితమహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా శ్రమదానం, శుక్రవారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి అగ్నిగుండ ప్రవేశ మహోత్సవం సందర్భంగా వాసవి మాత ఆలయాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని డిస్టిక్ గవర్నర్ చిరంజీవి క్లబ్బు అధ్యక్షులకు పిలుపునిచ్చారు.




## గీత కార్మికుల మద్యం షాపులకు దరఖాస్తులు ప్రారంభం : ఎక్సైజ్ సీఐ

జన సముద్రం న్యూస్, జనవరి 29, మాచర్ల.గీత కార్మికులకు మాచర్ల, దుర్గి పరిధిలో ప్రభుత్వం నుంచి మంజూరైన మూడు మద్యం దుకాణాలకు దరఖాస్తులు కోరన్నట్లు మాచర్ల ఎక్సైజ్ సిఐ వెంకటరమణ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేటాయించిన షాపులను మాచర్ల టౌన్ ఒకటి, రూరల్ లో ఒకటి, దుర్గి మండలంలో ఎక్కడైనా ఒకటి పెట్టవచ్చు అని అన్నారు. దరఖాస్తులకు గడువు ఈనెల 27 నుంచి ఫిబ్రవరి 5 వరకు ఉందని అన్నారు. 7వ తేదీన డ్రా నిర్వహించడం జరుగుతుందన్నారు. మరిన్ని వివరాలకు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లో సంప్రదించవచ్చునని తెలిపారు..

## సూరే వెంకట రామాంజనేయులు జ్ఞాపకార్థం 300 మందికి అన్నప్రసాద భోజనాల పంపిణీ కార్యక్రమం





శ్రీ వాసవి సేవ అన్నప్రసాద కమిటీ పర్యవేక్షణలో

జనసముద్రంన్యూస్, జనవరి 29.పల్నాడు జిల్లా కారంపూడి పట్టణంలోని గాంధీ బొమ్మ సెంటర్ లో గల శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం వద్ద శ్రీ వాసవి సేవా అన్నప్రసాద కమిటీ పర్యవేక్షణలో బుధవారం రోజున సూరే వెంకట రామాంజనేయులు జ్ఞాపకార్థం 300 మందికి అన్న ప్రసాద భోజనాల పంపిణీ నిర్వహణకు సహకరించిన వారు సూరే జ్యోతి కుమారుడు ఈశ్వర్ కుమార్ ధర్మపత్ని మౌనిక, అల్లుడు తమన కేదార్ ధర్మపత్ని ప్రత్యూష, సహకారం అందించడం జరిగినది ఈ నారాయణ సేవా కార్యక్రమంలో కళా సిల్వ్ సూరే బాబు, కమిటీ కన్వీనర్ భవిరిశెట్టి రామారావు, పొట్టు మూర్తి నాగబాబు, భవిరిశెట్టి గురవయ్య, వెచ్చ రాము, అన్నప్రసాద మహిళా కమిటీ సభ్యులు చిన్ని లక్ష్మి, భవిరిశెట్టి సీతామహాలక్ష్మి, పల్లా పద్మ, కందుకూరి దేవి, చిన్ని అనంతలక్ష్మి, చింతల శారద, సూరే ధనలక్ష్మి, గుండా మహేశ్వరి, యక్కల రమాదేవి, మద్దు హైమావతి, చింతా సుశీల, చింత రేణుక తదితరులు ఈ నారాయణ సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నమ్మకానికి నిలువెత్తు నిదర్శనం నెల్లూరి సూపర్ స్పెషాలిటీ హాస్పటల్.

జనసముద్రంన్యూస్, జనవరి 27, నర్సరావుపేట.



పల్నాడు జిల్లా నర్సరావుపేట పట్టణంలోని నరములు, కండరముల, మెదడు,ఫిట్స్ , మూర్ఛ, పక్షవాతం, స్ట్రోక్ , మితిమరుపు తలనొప్పి కళ్ళు తిరుగుట, వణుకు, వెన్నునొప్పి, మెడ నొప్పి, చేతులు కాళ్ళు తిమ్మిర్లు, మంటలు, ముఖం పక్కకు లాగటం, జ్వరాలు, బీపీ,షుగర్,పార్కిన్ సన్స్ మొదలైన జనరల్ వాటికి అధునాతన వైద్య సేవలు కలవు. పై వాటికి సంబంధించిన ఎలాంటి చిన్న సమస్యనైనా తనదైన ట్రీట్మెంట్ తో అతి తక్కువ రోజుల్లోనే, తక్కువ ఖర్చుతో చికిత్స ను అందిస్తూ నయం చేస్తున్న మనసున్న మారాజు డాక్టర్ నెల్లూరి రమేష్. ఈయన నడిపేదే నెల్లూరి సూపర్ స్పెషాలిటీ హాస్పటల్. వెనుకబడిన పల్నాడు ప్రాంతంలో ఉన్న పేద, మధ్యతరగతి వారి కోసం ఏర్పాటు చేయబడినదే నెల్లూరి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్. ఈ హాస్పటల్లో క్లిష్ట పరిస్థితిలో అంటే కుడికాలు నరం పట్టుకుని నడవలేని, నలుగురు మనుషులు సహాయంతో ఎత్తుకొని రావటం జరిగింది. తక్కువ రోజుల్లోనే అనగా కేవలం 10 రోజుల వ్యవధిలో కాస్త మాములుగా నడవగలుగుతున్న పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలం యర్రబాలెం గ్రామానికి చెందిన బి. హనుమంతరావు మాటల్లో... నేను ఆరోజు 15.1.2025 తేదీన నడవలేని స్థితిలో కుడికాలు నొప్పి, నరం పట్టుకుని జర్క్ తో నడవలేక, నిలబడలేక నరకయాతన పడుతూ నలుగురు మనుషులు సహాయంతో నెల్లూరి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కి రావడం జరిగింది. రాగానే ఎంఆర్ఐ స్కానింగ్ తీసి చికిత్స ప్రారంభించిన డాక్టర్ నెల్లూరి రమేష్ మూడు రోజుల్లోనే నొప్పి తగ్గించి నా బాధను తీర్చిన మహానుభావులు. ఆ తరువాత పది రోజులకు మందులు రాయించుకొని హాస్పిటల్ నుండి ఇంటికి వచ్చి మందులు వాడటం వల్ల పది రోజుల్లోనే



నెమ్మదిగా నడవగలుగుతున్నాను, ఒకరు సహాయం లేకుండా నా పనులు నేను చేసుకోగలుగుతున్నాను. దీనికి సహకరించిన నెల్లూరి రమేష్ డాక్టర్ గారికి మరియు హాస్పిటల్ సిబ్బందికి సదా రుణపడి ఉంటాను అని చికిత్స పొందిన హనుమంతరావు చెప్పటం జరిగింది. మరిన్ని వివరాలకు... నెల్లూరి సూపర్ స్పెషాలిటీ హాస్పటల్, జనరల్ మెడిసిన్, న్యూరాలజి, స్కిన్ %ఽ% కాస్మోటాలజి, పమిడిపాడు నెల్లూరి నాగయ్య టవర్స్, ఆవులూ సత్రం దగ్గర, సత్తెనపల్లి రోడ్, నర్సరావుపేట, ఫోన్ : 08647-222199, 9441728744, 9490398392 లో సంప్రదించగలరు. 24గం.లు ఎమెర్జెన్సీ సౌకర్యం కలదు. ఒకసారి వచ్చి చూడండి, మీకే తెలుస్తుంది.

## దాతల ఆశయాల కు అనుగుణంగా ధార్మిక సంస్థలు సేవలు అందించాలి:కూటమి నాయకులు






జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. జనవరి.29.దాతల ఆశయాల కు అనుగుణంగా ధార్మిక సంస్థలు సేవలు అందించాలి:కూటమి నాయకులులిదేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో ... పేద విద్యార్థులకు స్కాలర్షిప్ లు... గర్భిణీ స్త్రీలకు పోషకాహార నిమిత్తం నగదు పంపిణీ చేసిన కూటమి నాయకులుమంచి లక్ష్యంతో దాతలు ఏర్పాటుచేసిన ధార్మిక సంస్థలు వారి ఆకాంక్షలకు అనుగుణంగా సేవలు అందించాలని గుడివాడ కూటమి నేతలు పేర్కొన్నారు.గుడివాడ పట్టణం మార్కెట్ సెంటర్ వద్ద గల దేవాదాయ ధర్మాదాయ సంస్థకు చెందిన శ్రీ ఘంటసాల నాగభూషణం వైశ్య అన్నదాన సత్రం ఆధ్వర్యంలో..... పేద వైశ్య విద్యార్థులకు ప్రోత్సాహక స్కాలర్షిప్ ల పంపిణీ, ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో ప్రసవించనున్న గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహార నిమిత్తం నగదు పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు కార్యక్రమంలో పాల్గొన్న గుడివాడ జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, పట్టణ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, సీనియర్ టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్రావు,ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు యక్కలి మణిదీప్,ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గోకవరపు సునీల్,దేవాదాయ శాఖ అధికారులు 55 మంది పేద విద్యార్థులకు ఒక్కొక్కరికి 2వేల చొప్పున స్కాలర్షిప్ లను, ప్రభుత్వ హాస్పిటల్లో ప్రసవించనున్న 200 మంది గర్భిణీలకు ఒక్కొక్కరికి 1000 రూపాయలు చొప్పున పోషకాహార నిమిత్తం నగదును అందజేశారు. మంచి ఆశయంతో నాడు ఎందరో మహానుభావులు భవిష్యత్తు తరాలకు మేలు చేసేలా ధార్మిక సంస్థలు ఏర్పాటు చేయడం గొప్ప విషయమని ఈ సందర్భంగా జరిగిన సభలో కూటమి నాయకులు కొనియాడారు.ధార్మిక సంస్థల ఆధ్వర్యంలో ప్రజలకు సేవలు అందించేలా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము చేస్తున్న కృషిలో తామంతా భాగస్వామ్యం అవుతామని పట్టణ వైశ్య సంఘాల పెద్దలు పేర్కొన్నారు.దాతల లక్ష్యాలకు అనుగుణంగానే దార్మిక సంస్థల ద్వారా ప్రజలకు సేవలు అందిస్తున్నామని దేవాదాయ ధర్మదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ దాసరి శ్రీరామ వరప్రసాద్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గుడివాడ డివిజన్ దేవాదాయ ధర్మాదాయ శాఖ తనిఖీ అధికారి ఉయ్యూరు సుధాకర్, దేవాదాయ శాఖ అధికారులు కందుల గోపాలరావు, యార్లగడ్డ వాసు,గంగు శిరీష , శ్రీ విగ్నేశ్వర స్వామి వారి దేవస్థాన కమిటీ చైర్మన్ సాయన రాజేష్, జనసేన నాయకులు వేమూరీ త్రినాథ్, పట్టణ వైశ్య సంఘాల పెద్దలు జవ్వాజి గంగరాజు, కొత్త వీరయ్య, కూరేళ్ళ శ్యామ్, దోస పాటీ హరిప్రసాద్, పలువురు దేవాదాయ శాఖ ఉద్యోగులు, పాల్గొన్నారు.




## సంక్షేమ పథకాలకు శానిటరీ వర్కర్లు దూరం

జనసముద్రం న్యూస్,గాజువాక,విశాఖపట్నం,జనవరి29,

జివిఎంసి 74వ వార్డు పారిశుద్ధ్యం కార్మికుల మస్తర్ పాయింట్ వద్ద జనరల్ బాడీ సమావేశం మధ్యాహ్నం 2గం ,. లకు జరిగింది. జివిఎంసి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (సిఐటియు) గాజువాక జోన్ కమిటీ గొలగాని అప్పారావు (జనరల్ సెక్రెటరీ) పాల్గొని మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకం గ్యాస్ సబ్సిడీ ఇవ్వటం లేదు. ఎకౌంట్లో డబ్బులు పడటం లేదు. ఎంప్లాయ్ అని ఒకే ఒక కారణం. జివిఎంసి అధికారులచే ఎంప్లాయ్ కాదు ఔట్ సోర్సింగ్ (ఆప్కాస్) వర్కర్ అని సర్టిఫికెట్ తీసుకొని సివిల్ సప్లై ఆఫీస్కు వెళ్ళి ఎంక్వయిరీ చేయగా ప్రభుత్వం నుండి పారిశుద్ధ్యం కార్మికుల కోసం గ్యాస్ సబ్సిడీ అమలు చెయ్యాలని ఎటువంటి సర్క్యులేరు రాలేదు అని సివిల్ సప్లై అధికారులు తెలిపారు. పారిశుద్ధ్యం కార్మికులకు కూటమి ప్రభుత్వం స్పందించి అవార్డులు, రివార్డులు కంటే కనీస వేతనాలు చెల్లించాలని 12వ పి ఆర్ సి విడుదల చేసి సంక్షేమ పథకాలు అమలు చెయ్యాలని డిమాండ్ చేశారు. గొలగాని అప్పారావు, కొండమ్మ, సంతోష్, రామకృష్ణ తదితరు.



## మాచర్ల పురపాలక సంఘం వారి విజ్ఞప్తి

జనసముద్రం న్యూస్, జనవరి 29, మాచర్ల.మాచర్ల పట్టణంలో పలుచోట్ల అనగా మెయిన్ రోడ్డు పక్కన, బిల్డింగుల పై ,రోడ్డు జంక్షన్ పాయింట్ల యందు మొదలగు వివిధ ప్రాంతాలలో అనధికారికంగా ఫ్లెక్సీలు బ్యానర్లు ఏర్పాటు చేసి ఉన్నారు మరియు అనధికారికంగా ప్రకటనలు కూడా ఏర్పాటు చేసినట్లు మాచర్ల మున్సిపల్ సంఘం వారు గుర్తించటం జరిగింది. ప్రజా భద్రత రాకపోకల దృష్ట్యా అన్ని ఫ్లెక్సీలను బ్యానర్ లను తొలగించుటకు మాచర్ల మున్సిపల్ సంఘం వారు తగు చర్యలు చేపట్టడం జరుగుతుంది. కావున మూడు రోజుల వ్యవధిలో మీరు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను బ్యానర్లను మీరే స్వయంగా తొలగించుకోవలసినదిగా కోరడమైనది మరియు అనధికార ప్రకటన గురించి మున్సిపల్ సంఘం వారిచే ముందుగా అనుమతి పొందవలెను, లేనియెడల అన్ని ప్రకటనల బ్యానర్లు, ఫ్లెక్సీలను మున్సిపల్ సంఘం వారిచే తొలగించబడటం జరుగుతుంది.



## తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం డైరీ మరియు క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఏపీ డీజీపీ

జనసముద్రంన్యూస్, జనవరి 29, పల్నాడు జిల్లా, నర్సరావుపేట.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డీజీపి ద్వారకా తిరుమలరావు బుధవారం తన ఆఫీసు లో తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం డైరీ మరియు క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డీజీపీ ద్వారకా తిరుమలరావు తోపాటు తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం అధ్యక్షులు మరియు ఉపాధ్యక్షులు పలువురు విలేకరులు పాల్గొన్నారు.

## పల్నాడు ప్రాంత అభివృద్ధికి కృషి చేసి, ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానం ఏర్పరచుకున్న మహోన్నత వ్యక్తి జూలకంటి నాగిరెడ్డి: ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి

### మాజీ ఎమ్మెల్యే నాగిరెడ్డికి నివాళులర్పించిన ఎమ్మెల్యే



జనసముద్రంన్యూస్, వెల్దుర్తి, జనవరి 29.మాజీ ఎమ్మెల్యే జూలకంటి నాగిరెడ్డికి, ఆయన కుమారుడు మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి బుధవారం నివాళులు అర్పించారు. వెల్దుర్తి మండల కేంద్రంలోని ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే జూలకంటి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మాచర్ల సమితి ప్రెసిడెంట్ గా 8 సంవత్సరాలు పనిచేసి పల్నాడు ప్రాంత ప్రజల మనసును చూరగొన్నారని అన్నారు. ఆ సమయంలోనే పల్నాడు ప్రాంతంలో ఎంతోమంది నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇప్పించి, పల్నాడు ప్రాంత అభివృద్ధికి కృషి చేసి, సుస్థిర స్థానాన్ని ఏర్పరచుకున్న మహోన్నత వ్యక్తి నాగిరెడ్డి అని కొనియాడారు. మాచర్ల, గురజాల శాసనసభ్యునిగా పనిచేసిన సమయంలో ఆయా ప్రాంతాల అభివృద్ధికి, కార్యకర్తల సంక్షేమానికి పెద్దపీట వేసే వారని అన్నారు. ఆయన లోకం వదిలి వెళ్లి 26 సంవత్సరాలు అయినప్పటికీ ఏ ప్రాంతానికి వెళ్లిన నాగిరెడ్డి కుటుంబం అంటే, వారు చూపిస్తున్న ఆదరణ ప్రేమాభిమానాలు మరువలేనివి అని అన్నారు. నీటిపారుదల అభివృద్ధి ఆగ్రోస్ కార్పొరేషన్ చైర్మన్ గా అన్నదాతలకు అండగా నిలిచిన సంఘటనలు నేటికీ ఆనాటి తరం ప్రజలు మరిచిపోలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి మండల పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఆయనకు నివాళులు అర్పించారు.

## డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రోహిబిషన్ అండ్ ఎక్సైస్



జన సముద్రం ఏలూరు జిల్లా చింతలపూడి జనవరి 29

శ్రీమతి శ్రీలత మేడం మరియు ఏలూరు అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ఎన్ఫోర్స్మెంట్ శ్రీ కె ఎన్ వి ప్రభు కుమార్ మరియు డీపీఈఓ ఆఫ్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఏలూరు శ్రీ ఏ. ఆవులయ్య ఆదేశాల మేరకు చింతలపూడి మండలంలో నాగిరెడ్డిగూడెం మరియు పతంగుల గూడెం గ్రామా లలో దాడులు నిర్వహించి నాగిరెడ్డి గూడెంలో వ దిత్య కృష్ణ ,జాతుతూ తారా అను ఇరువురిని 700 లీటర్ల బెల్లపు ఊటతో పట్టుకోవడం జరిగినది, మరియు అదేవిధంగా పంతంగుల గూడెంలో 700 లీటర్ల బెల్లపు ఊట 10 లీటర్ల నాటు సారాయిని పట్టుకోవడం అయినది, తదుపరి పాత నాటు సారా కేసులలో ముద్దాయిలు అయిన నాగిరెడ్డి గూడెం గ్రామానికి చెందిన వదిత్య కృష్ణ జాతోతూ తార ఇరువురిని 129 బి ఎన్ ఎస్ ఎస్ ప్రకారం చింతలపూడి ఎమ్మార్వో ఎదుట బైండోవర్ చేయుట జరిగినది అని చింతలపూడి ఎక్సైజ్ సీఐ అయిన పి .అశోక్ తెలిపినారు. ఈ దాడులలో ఎన్ఫోర్స్మెంట్ సీఐ పీ. ఎస్. డి. భోగేశ్వర రావు ఏలూరు స్టేషన్ ఎస్ఐ యు గౌరీ శంకర్ చింతలపూడి ఎస్సైఅయిన ఖలీల్, వారి సిబ్బంది పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయిలో ప్రతిభ చూపిన అన్నమయ్య జిల్లా స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు

### రాష్ట్ర డిజిపి నుంచి ప్రశంసా పత్రాలు పొందిన స్కౌట్స్ విద్యార్థులు

### విద్యార్థులను అభినందించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

రాయచోటి, జనవరి 29:-జన సముద్రం విజయవాడలోని ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించిన 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల మార్చ్ ఫాస్ట్ లో పాల్గొని ప్రతిభ చూపిన అన్నమయ్య జిల్లా స్కౌట్ అండ్ గైడ్ విద్యార్థులను బుధవారంరాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అభినందించారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గణతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర గవర్నర్ శ్రీ అబ్దుల్ నజీర్ గారికి గౌరవ వందనం సమర్పించే స్కౌట్స్ అండ్ గైడ్స్ బృందంలో గాలివీడు మండలం నూలివీడు జిల్లా పరిషత్ హైస్కూల్ స్కౌట్ విద్యార్థులు నరసింహ, గణేష్, గైడ్ విద్యార్థినిలు వైష్ణవి, గీతామాధురిలు ఉన్నారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ గౌరవ గవర్నర్, ముఖ్యమంత్రిల సమక్షంలో జరిగిన మార్చ్ ఫాస్ట్ లో నూలివీడు హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ చూపి జిల్లాకు మంచి పేరు తీసుకురావడం గర్వంగా ఉందన్నారు. రాష్ట్ర డిజిపి నుంచి ప్రశంసా పత్రాలు పొందడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.

## పేదలు,విద్యార్థుల కోసం ప్రతి పార్లమెంట్ నియోజక వర్గ పరిధిలో ప్రభుత్వ మెడికల్ కళాశాల ఉండాలన్న జగన్ సంకల్ప ఆలోచనలకు తూట్లు పొడుస్తున్న కూటమి ప్రభుత్వం

### ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ అన్యాయం

### సామాన్యుడికి వైద్య విద్యను దూరం చేయొద్దు

### వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి



రాయచోటి జనవరి,29 జనసముద్రంపేదలు,విద్యార్థుల కోసం ప్రతి పార్లమెంట్ నియోజక వర్గ పరిధిలో ప్రభుత్వ మెడికల్ కళాశాల ఉండాలన్న జగన్ సంకల్ప ఆలోచనాలకు కూటమి ప్రభుత్వం తూట్లు పొడుస్తోందని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు.2019 లో ఒంటరిగా పోటీ చేసి ,జగన్ ముఖ్యమంత్రి అయి పేదలు, విద్యార్థుల కోసం ప్రతి పార్లమెంట్ నియోజక వర్గ పరిధిలో ప్రభుత్వ మెడికల్ కళాశాల ఉండాలని ప్రారంభించి, బిల్డింగులు దాదాపుగా పూర్తి చేసి, 5 మెడికల్ కళాశాలలకు ఎం సి ఏ అప్రూవల్స్ తెచ్చుకున్నారన్నారు.అందులో 2023-2024 లో 750 కొత్త ఎం బిబిఎస్ సీట్లతో మచిలీపట్నం,విజయనగరం,ఏలూరు,నంద్యాల,రాజమండ్రి లలో ప్రారంభమయ్యాయని అవి 300 పడకల ఆస్పత్రుల తో కొనసాగుచున్నా యన్నారు.2024-25లో ప్రారంభం 750 సీట్లతో కావాల్సినవాటిని స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడే అవసరం లేదని ఎం సి ఏ కి రాయడం చాలా దురదృష్టకరమన్నారు.దానివల్ల కట్టిన భవనాలు నిరుపయోగంగా ఉన్నాయన్నారు.ఈ సంవత్సరంలో ప్రారంభం కావాల్సిన పాడేరు, మార్కాపురం, ఆదోని, మదనపల్లె, పులివెందుల లలో మెడికల్ కళాశాలలకు అడ్డుకట్ట వేశారన్నారు.రేపు సంవత్సరం 2025-26లో ప్రారంభం కావాల్సినటువం టిపిడుగురాళ్ల, బాపట్ల, పార్వతీపురం, నర్సీపట్నం, పెనుకొండ,పాలకొల్లు, అమలాపురం లలో దాదాపుగా 2 వేల ప్రభుత్వ సీట్లు అందుబాటులోకి వచ్చేవన్నారు.వాటి బిల్డింగ్ లు దాదాపుగా పూర్తి కావచ్చాయన్నారు. వాటిని ఎందుకని ఈ ప్రభుత్వం అడ్డుకుంటుంటుందో అర్థం కావడం లేదన్నారు.పేద, మధ్య తరగతి కుటుంబీకుల విద్యార్థులుకు సీట్లు రాకపోవడంతో డాక్టర్ కావాలన్న ఆశయంతో వారు చైనా, పిలిప్పైన్స్,రష్యా లకు వెళ్లి లక్షల రూపాయలు ఖర్చు పెట్టి అష్టకష్టాలు పడుతున్నారన్నారు. దానికి వాళ్ళ తల్లిదండ్రులు, విద్యార్థుల పడుతున్న బాధలను ఈ ప్రభుత్వం గమనించడం లేదన్నారు. పేదలకు అందాల్సిన మెడికల్ సీట్లను నిర్దాక్షిణ్యంగా కోతలు విధిస్తూ కేంద్రం అనుమతులు ఇస్తుంటే స్వయంగా వద్దని చెప్పి,నిర్మాణంలో ఉన్న మెడికల కళాశాలలను ప్రయివేట్ పరం చేయాలన్న చంద్రబాబు చేస్తున్న ఆలోచనలు దురదృష్టకరమన్నారు.ఈ మెడికల్ కళాశాలలతో పాటు 300 బెడ్ల సామర్థ్యం గల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు వచ్చి పేద ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉండేదని, వాటిని ఎందుకు అడ్డుకుంటున్నారో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమాధానం చెప్పాలని ఆయన కోరారు. ఈ కళాశాలలో డిగ్రీలు పూర్తి చేసుకుని, తరువాత పీజీ లు కూడా చేసుకునే అవకాశాలు కలిగేవని, తదనంతరం ఆ ప్రాంతాలు వైద్య పరంగా అభివృద్ధి చెందే అవకాశం కలిగి దేశంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వైద్యపరంగా అద్భుతంగా తీర్చిదిద్ద బడేదన్నారు.ఇప్పుడు న్న ప్రభుత్వ మెడికల్ కళాశాలలలో జగన్ హయాంలో మంజూరైన టువంటికి ముందున్న ప్రభుత్వ మెడికల్ కళాశాలలలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత కడప,ఒంగోలు,శ్రీకాకుళం తదితర మెడికల్ కళాశాలను మంజూరు చేసారని ఆయన గుర్తు చేశారు.16 ఏళ్ళు ముఖ్యమంత్రి గావున్న చంద్రబాబు నాయుడు హయాంలో ఒక్క ప్రభుత్వ మెడికల్ కళాశాల మంజూరు కాకపోవడం చూస్తే వారి దూరదృష్టి ఏంటో అర్థమవుతుందన్నారు.వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆరోగ్యశ్రీ ని పెట్టి లక్షల మంది ప్రాణాలను కాపాడారన్నారు.వైఎస్ఆర్ పేరుతో హెల్త్ యూనివర్సిటీ పెడితే ఎంతో గొడవ సృష్టించారన్నారు.చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన వెంటనే దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ ను అవమానించిన తీరు, విగ్రహాలు ద్వంసం చేయడం, అక్షరాలు తీసే విధానం చాలా దురదృష్టకరమన్నారు.ఈ రాష్ట్రానికి వైద్యం, విద్యాపరంగా వైఎస్ఆర్, తరువాత జగన్ లే మంచి చేశారని ఆయన స్పష్టం చేశారు.కూటమి ప్రభుత్వం సామాన్యుడికి వైద్య విద్యను దూరం చేయొద్దని శ్రీకాంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. తమ హయాంలో రాయచోటి ప్రభుత్వాస్పత్రిని అద్భుతంగా నిర్మించడం జరిగిందని, పట్టణ ఆరోగ్యకేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను అభివృద్ధి చేయడం, వైద్యులు,సిబ్బంది ఖచ్చితంగా ఉండేలా చర్యలు తీసుకోవడం జరిగిందని శ్రీకాంత్ రెడ్డి గుర్తు చేశారు.

## కళాకారుడు పంతగాని యానాది 13 వ వర్ధంతి సందర్భంగా గొప్ప అన్నదానం

### ఆలాపన సినీ ఆర్కెస్ట్రా ఆర్గనైజర్ సహకారంతో









రైల్వే కోడూరు జన సముద్రం న్యూస్ జనవరి 29

ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రాజంపేట మండలం మిట్టమీద పల్లె గ్రామపంచాయతీ సింగన వారి పల్లె గ్రామ వాస్తవ్యులు కీర్తిశేషులు పంతగాని. యానాది 13వ వర్ధంతి సందర్భంగా 29-01-2025 న మూడు పూటలా గొప్ప అన్నదానం జరిపించారు రాజంపేట పట్టణం ఆర్.ఎస్ రోడ్డు నందుగల కింగ్స్ వే టైలరింగ్ షాప్ ఓనర్ మరియు ఆలాపన సినీ ఆర్కెస్ట్రా ఆర్గనైజర్ పంతగాని పెంచలయ్య, అరుణ దంపతులు, ఆధ్వర్యంలో కీర్తిశేషులు పంతగాని .యానాది కుటుంబ సభ్యులు తమ్ముడు పంతగాని .చిన్నయ్య, లక్ష్మమ్మ దంపతులు మరియు వీరి కుమారులు ఆలాపన ఆర్కెస్ట్రా ఆర్గనైజర్ పంతగాని. పెంచలయ్య, అరుణ దంపతులు, పంతగాని. శ్రీనివాసులు, లక్ష్మీదేవి దంపతులు మరియు పంతగాని చిన్నయ్య లక్ష్మమ్మ దంపతుల మనవళ్లు ప్రదీప్, హర్షవర్ధన్, మనవరాళ్లు మాధవి, హాసిని, సిరి, మరియు పంతగాని. శిఖామణి, పంతగాని. శంకరయ్య స్వామి,జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం సందర్శించి కీర్తిశేషులు పంత. యానాది గారి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు వారి తమ్ముడు కుమారులు వారి తమ్ముడు కోడళ్ళు వారి మనవళ్లు మనవరాలు, వారి గనా స్వర యానాది గారి జ్ఞాపకాలు వారి గాన స్వరం ద్వారా అందరికీ వినిపించి అందరి మనసులలో కీర్తిశేషులు పంతగాని యానాది వారు ఎల్లప్పుడూ అందరి హృదయాలలో ఉంటూ అందరి జ్ఞాపకాలలో ఉంటూ అందరి ఆకలి తీరుస్తున్నారంటూ గాన ద్వారా వినిపించారు అందరిని యమరిపిస్తూ ఆనంద పరుస్తూ గొప్ప అతి భారీ అన్నదానం జరిపించారు జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం జాతీయ ప్రధాన రహదారి ముక్కా వారి పల్లె ఆఫీసు నుండి మహిళా మేనేజర్ హేమలత, ఆశ్రమం ఫుడ్ ఆర్గనైజింగ్ మహిళా మేనేజర్ పుల్లగంటి సిద్ధమ్మ , ప్రభుత్వ పాఠశాల మాజీ విద్యా కమిటీ చైర్మన్ చంద్రమ్మ, జీవనజ్యోతి ఆనంద నిలయం చైర్మన్ పాణ్యం సుబ్రహ్మణ్యం స్వామి , విశ్రాంత కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ చల్ల లక్ష్మీకర్ రెడ్డి, భగవద్గీత బోధకులు జీవనజ్యోతి ఆనంద నిలయం గౌరవ సలహాదారులు చల్ల విజయభారతి రెడ్డి, గాల సరస్వతమ్మ,ఆధ్వర్యంలో కీర్తిశేషులు పంతగాని యానాది 13వ వర్ధంతి సందర్భంగా గొప్ప నివాళులు జరిపించారుజీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం నందు ఆ దారిన వెళ్లే పాథ చారులు సైతం ఆకలి తీర్చుకున్నారు ఆకలి తీర్చుకున్న ప్రతి ఒక్కరూ ప్రత్యేక నివాళులు తెలిపారు పంతగాని వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు.ఇలాగే ఎవరైనా పెళ్లి రోజులు పుట్టినరోజులు మరి ఏ ఇతర శుభకార్యాలకైనా అన్నదానం జరిపించదలచిన వారు ఒక వారం రోజులు ముందుగా ముక్కావారి పల్లె జాతీయ ప్రధాన రహదారి కెనరా బ్యాంక్ పక్కన ఉన్న జీవనజ్యోతి ఆనంద నిలయం ఆఫీసు నందు ఆఫీస్ మహిళా మేనేజర్ హేమలత వారిని సంప్రదించాలని లేదా క్రింది ఫోన్ నెంబర్లను 8688529454,9703105755,7893603901,8501005384,9030068619,9440883354,7382868619,8096480915, సంప్రదించవలెననిఆశ్రమం వర్కింగ్ మేనేజర్ దట్టం రఘురామయ్య తెలిపారు.



## .ప్రజా యుద్ధనౌక గద్దర్ పై కేంద్ర మంత్రి బండి సంజయ్ చేసిన అనుచిత వ్యాఖ్యలు తీవ్రంగా ఖండిస్తు బండి సంజయ్ దిష్టిబొమ్మ దగ్నం కార్యక్రమం.

### ప్రజాయుద్ధ నౌక గద్దర్ కి పద్మశ్రీ అవార్డు ప్రకటించాలని యూత్ కాంగ్రెస్ తరపు నుండి డిమాండ్ చేస్తున్నాం

### ఎల్లారెడ్డి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సర్దార్ నాయక్

జనసముద్రం న్యూస్ తాడ్వాయి జనవరి 29 కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గం తాడ్వాయి మండలం కేంద్రంలోని ప్రజా యుద్ధ నౌక గద్దర్ పైన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆదేశాల మేరకు నేడు యూత్ కాంగ్రెస్ ఎల్లారెడ్డి నియోజకవర్గ అధ్యక్షులు సర్దార్ నాయక్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించి కేంద్రమంత్రి బండి సంజయ్ దిష్టి బొమ్మ దగ్ధం చేసిన నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు ఈ సందర్భంగా ఎల్లారెడ్డి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సర్దార్ నాయక్ మాట్లాడుతూ... తన గానంతో తెలంగాణ ఉద్యమాన్ని ఉత్తేజపరిచిన ప్రజా యుద్ధనౌక గద్దర్ ని అమిత్ షా చెప్పులు మోసే బండి సంజయ్ విమర్శించడం హాస్యాస్పదంగా ఉందని...ఇప్పటికైనా కేంద్రం స్పందించి బండి సంజయ్ నీ క్యాబినెట్ నుండి బర్తరఫ్ చేసి...తెలంగాణ నుండి ప్రతిపాదించిన ప్రజా యుద్ధనౌక గద్దర్ కి పద్మశ్రీ అవార్డును ప్రకటించాలని యూత్ కాంగ్రెస్ నుంచి డిమాండ్ చేస్తున్నాం




## నకిలీ నోట్ల కేసులో మరొక నిందితుడు అరెస్ట్

జన సముద్రం న్యూస్ గాంధారి జనవరి 29

గాంధారి మండలం చద్మల్ తండా గ్రామపంచాయతీలో సంక్రాంతి సందర్భంగా జరిగే లక్ష్మమ్మ జాతర సందర్భంగా నకిలీ నోట్ల కేసులో దొరికిన ఏడుగురు నేరస్థులను ఈనెల 24 తారీకు జ్యూడిషల్ రిమాండ్ పంపగా, పరారీలో ఉన్న ఇద్దరు నిందితులలో ఒకడైన మారుసుకోల తిరుపతిఏరాజు ను అన్నారం గ్రామము మంచిర్యాల జిల్లా నందు పట్టుకొని విచారించవా అతను చేసిన నేరం ఒప్పుకొనగా ఈరోజు జ్యూడీషియల్ రిమాండ్ కు పంపనైనది. మరో నిందితుడైన జగన్ పరారీలో కలదు. త్వరలో పట్టుకుంటామని ఎల్లారెడ్డి డిఎస్పి శ్రీనివాసులు తెల్పనైనది. ఇది కార్యక్రమంలో సదాశివ నగర్ %జ×% సంతోష్ కుమార్ మరియు గాంధారి ఎస్సై ఆంజనేయులు మరియు సిబ్బంది పాల్గొన్నారు




## ఏబీవీపీ ఆధ్వర్యంలో ఖేలోభారత్ క్రీడోత్సవ్

జనసముద్రం ,మహేశ్వరంన్యూస్(జనవరి29):అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ తుక్కుగుడ నగర శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఖేలో భారత్ క్రీడోత్సవ్ -2025 నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ జాయింట్ కలక్టర్ బిఎస్ వి వి ఎస్ మూర్తి పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు ఆటల పట్ల ఆసక్తి పెంచుకోవాలి తెలియజేసారు. ఆటల పోటి అనంతరం ఆటల్లో పాల్గొన్న విజేతలుగా నిలిచినవారికి బహుమతులు అందజేసారు.ఈ కర్యక్రమంలో రాష్ట్రా లా ఫోరమ్ కన్వీనర్ సాయి చరణ్ ,విశాల్ సంజీవన డైరక్టర్ కిరణ్ కుమార్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గుణవంత్ ,ఖేల్ ఉత్సవ్ కన్వీనర్ వెంకటరమణ, అఖిల్, మహేష్, శంకర్,సోను,వరుణ్,త్రిశుల్ తదితరులు పాల్గొన్నారు.



## పుష్య అమావాస్య సందర్భంగా
## శ్రీ శివశంకర మహామ్మాయి దేవాలయంలో ప్రత్యేక పూజలు

జన సముద్రం దినపత్రిక: జనవరి 29 ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జ్:-



ఉప్పల్ మున్సిపల్ పరిధిలోనిశ్రీ శివశంకర మహామ్మాయి దేవాలయంలో పుష్య మాస అమావాస్య సందర్భంగా శ్రీ మహామ్మాయి దేవి ప్రత్యేక అలంకరణ మరియు అన్న ప్రసాద వితరణ జరిగింది.ఈ కార్యక్రమంలో దేవాలయ సభ్యులు ఉప్పోజి బలవంత చారి,విశ్వబ్రాహ్మణ ఆత్మగౌరవ భవన చైర్మెన్ శ్రీ లాలుకోట వెంకట వారి గారు, ఉప్పోజి బిక్ష పతి,రాజు గోపాల చారి,శ్రీను,పల్లెర్ల గోపి, చోల్లేటి బ్రహ్మ చారి,పురుషోత్తం, శ్రీనివాస్,శ్రీధర్,రాజ మల్లేశ్ చారి,శమిర్ పేట హనుమంతు రెడ్డి,ఎసురి యాదగిరి,బజార్ జగన్నాథ్ గౌడ్,పిట్టెల రాం చందర్,శ్రీనివాస్ రావు,శ్రీనివాస్ గౌడ్,మందుముల అంజిరెడ్డి, మామిల్ల బాల్ రాజు, శ్రీనివాస్, మల్లేశ్,మహేష్, సంతోష్,సాయి,శివ,ఉపేందర్, మరియు బింగి దశరథ్ గౌడ్,శ్రీకాంత్ చారి,పాపయ్య గౌడ్,మల్లేశ్,ముదిగొండ రవి,జంగయ్య, తురాయి దాస్,మహేందర్, కృష్ణ,నరసింహ చారి, బాల్ రాజు, కృష్ణ,మోహన్ రెడ్డి,పసుపు నెటి రమేష్,ప్రశాంత్ కుమార్, పవన్ కుమార్,వెంకటేశ్,భవాని శంకర్,సాయిరాం,గౌతమ్ చారి, సంతోష్ కుమార్,అశోక్ గౌడ్,తదితర భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.



## బోల్లపల్లి నుంచి సంగెం వరకు చైతన్యపురం నుంచి ఎదురు రోడ్డు నిర్మాణం చేయాలండి ఎమ్మెల్యేకు వినతి.

జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి భువనగిరి శాసనసభ్యులు కుంభ అనిల్ కుమార్ రెడ్డి గారిని కలిసి బొల్లెపల్లి, సంగం రోడ్డు నుండి చైతన్యపురం మరియు చైతన్యపురి నుండి ఏదుల్లగూడెం రోడ్డు నిర్మాణం అడగడం జరిగింది. ఎమ్మెల్యే 4.50 కోట్లు శాంక్షన్ జరిగినది త్వరలో ఫస్ట్ ప్రియారిటి ఇస్తానని చెప్పినారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు కొరకు అడగడం జరిగింది. ఎమ్మెల్యే గారిని కలిసి వారితో ఏదుళ్ళగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు గూడూరు వెంకటరెడ్డి, గూడూరు యాదిరెడ్డి, కొలను ప్రతాపరెడ్డి, జూకంటి వెంకటేశం, బోడపట్ల జాన్ రెడ్డి కలవడం జరిగింది.



## దుద్యాల మండల ముదిరాజ్ అధ్యక్షుని ఎన్నిక

కొడంగల్ మండల్ జనవరి 29 జనసముద్రం న్యూస్. ముదిరాజ్ భవనంలో కొడంగల్ ముదిరాజ్ తాలూకా అధ్యక్షుడు తలారి శేఖర్ ఆధ్వర్యంలో దుద్యాల మండలం ముదిరాజ్ అధ్యక్షునిగా రవికుమార్ ముదిరాజ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రవికుమార్ ముదిరాజ్ మాట్లాడుతూ నాకు ఈ పదవి ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కూర వెంకటయ్య మాట్లాడుతూ ముదిరాజ్ సోదరులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు అన్ని రంగాల్లో మన ముదిరాజులు ముందుండాలని అన్నారు. అలాగే మన ముదిరాజులు ఐక్యమత్యంగా ఉండి మన హక్కులు సాధించుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో నవీన్ కుమార్ ముదిరాజ్, శేఖర్ ముదిరాజ్, సాయిలు ముదిరాజ్, పాల్గొన్నారు.

# బండి సంజయ్ అహంకార పూరిత మాటల్ని మానుకో

**హుస్నాబాద్ యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల చైతన్య ఖండించారు.**

**బండి సంజయ్ నిన్ను రాబోయే రోజులలో రోడ్లమీద తిరగనియం ఖబర్దార్**



జనసముద్రం న్యూస్ హన్మకొండ జనవరి29:కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అహంకార పూరిత మాటల్ని హుస్నాబాద్ యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల చైతన్య ఖండించారు.ఎల్కతుర్తి మాజీ దేశ ప్రధానిగా ఎన్నో సంస్కరణలు చేసి ఈ దేశానికి సేవలందించిన ఉక్కు మహిళ ఇందిరా గాంధీ నీ ఉగ్రవాదితో పోల్చడంపై బండి సంజయ్ వ్యాఖ్యలను యువజన కాంగ్రెస్ నియోజకవర్గ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని కేంద్ర మంత్రి స్థాయిలో ఉండి మాట్లాడటం నీతిమాలిన చర్య అని ఐ వై సీ పక్షాన హెచ్చరిస్తున్నామని తెలిపారు, కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డు ఫోటో ఉంటే మీకు ఇల్లు ఇవ్వమని చెప్పడం ఒక దుర్మార్గమైన చర్యగా మేము భావిస్తున్నామని అలాగే ఇందిరమ్మ ఇండ్లు పథకంలో 100 లో 85 శాతం రాష్ట్ర ప్రభుత్వం నిధులు అయితే మీ బిజెపి ప్రభుత్వం 15 శాతం వాటా ఇస్తే మీ, ప్రభుత్వం నువ్వు ఏ విధంగా మాట్లాడుతున్నావో తెలుసుకొని మాట్లాడాలని అలాగే ప్రజా యుద్ధ నౌక గద్దర్ పైన నక్సలైట్ హంతకుడు బిజెపి భావజాలం లేని వ్యక్తికి మేము ఎలా అవార్డులు ఇస్తామని మీడియా వేదికగా అనడం జరిగిందని తెలిపారు, ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఇంజనీరింగ్ చదివినప్పటికీ విదేశాలలో ఉద్యోగం చేసే బంగారు జీవితాన్ని గడిపే ఆకాశం ఉన్నప్పటికీ పేద ప్రజలు బడుగు బలహీన వర్గాల కోసం తన గళంతో ప్రజలను చైతన్యం చేసి తెలంగాణ రాష్ట్రం సిద్ధించడంలో ముఖ్య భూమికను పోషించారు అలాంటి వాగ్గేయకారుడైన గద్దర్ నీ అవహేళన చేయడం ఏమాత్రం సరి కాదని మీరిచ్చే అవార్డులు రివార్డులు గద్దర్ లాంటి గొప్ప వ్యక్తికి అవసరం లేదని వారు తెలంగాణ నాలుగు కోట్ల ప్రజల హృదయాలలో ఉన్నాడని,కొనియాడారు, ఇకనైనా ఒళ్ళు దగ్గర పెట్టుకొని నడుచుకోవాలని బండి సంజయ్ కి సూచించారు తెలంగాణ రాష్ట్రం నుండి కేంద్ర హోం సహాయ మంత్రిగా ఉన్న నీవు రాష్ట్రానికి ఏమి నిధులు తీసుకొచ్చే ప్రయత్నం చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వానికి వచ్చే ఆదరణను ఓర్వలేక ఆవకులు చవాకులు మాట్లాడుతూ నీ అర్థం పర్థం లేని మాటలతో తెలంగాణ ప్రజల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీస్తున్నావని ఇలాగే కొనసాగితే బండి సంజయ్ నిన్ను రాబోయే రోజులలో రోడ్లమీద తిరగనియం ఖబర్దార్ అని ఎక్కడికక్కడే సంజయ్ అడ్డుకుంటామని యువజన కాంగ్రెస్ తరపున హెచ్చరిస్తున్నాం ఈ కార్యక్రమంలో మండ సుమన్ యూత్ కాంగ్రెస్ మాజీ జిల్లా కార్యదర్శి సిద్దిపేట యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షులు సంధ్య ప్రశాంత్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఈరా బీమ్ రాజ్ ఎర్రోళ్ల రాజేష్ తడుగుల రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు

# వంద విజయాల ఇస్రోకు వందనం.

**శంతన్ రామరాజు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి,**

**కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ జనవరి29

మహబూబాబాద్ పట్టణ పరిధిలో .గాదె రుక్మారెడ్డి,వంద విజయాల ఇస్రోకు వందనం అని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు శంతన్ రామరాజు అన్నారు. ఈరోజు ఇస్రో ప్రయోగించిన రాకెట్ విజయవంతం అయిన దరిమిలా స్థానిక గాదెరుఖ్మారెడ్డి మెమోరియల్ పాఠశాలలలో సంబురాలు నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు కమ్మగాని కృష్ణమూర్తి నిర్వహించిన ఈవేడుకల్లో శంతన్ రామరాజు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈఆసందర్భంగా విద్యార్థులనుద్దేశించి శంతన్ రామరాజు మాట్లాడుతూ ఈనాటి ఇస్రో విజయం దేశానికి గర్వకారణమన్నారు. నలభై కిలోల బరువుగల ఉపగ్రహంతో మొదలై ఈరోజు నాలుగువేల టన్నుల బరువున్న ఉపగ్రహాలను నింగిలోకి పంపే స్థాయికి చేరుకున్న ఘనత మన ఇస్రోదన్నారు. 1975లో ఆర్యభట్ట నుండి ఈరోజు ప్రయోగించిన GSLV F15 రాకెట్ ప్రయోగంతో కొత్త చరిత్ర మొదలైందన్నారు. క్రయోజనిక్ ఇంజన్ల పరిజ్ఞానాన్ని ఇవ్వ నిరాకరించిన అమెరికాకు దీటుగా ఇస్రో కొత్త ఆవిష్కరణలకు తెరతీసిందన్నారు. ఇయ్యాల శాస్త్రసాంకేతికంగా దేశం ముందుంది అంటే అదంతా ఇస్రో మేధస్సనే విషయం మరువరాదన్నారు. 2017లో పిఎసెల్వి రాకెట్ ద్వారా 104 ఉపగ్రహాలను




ఒకేసారి విజయవంతంగా ప్రయోగించి అమెరికా, రష్యా, చైనా దేశాలకు సవాల్ విసిరిందన్నారు. ప్రపంచం నివ్వరపోయేలా అంగారక దక్షిణధృవంపై ఉపగ్రహాన్ని దించడమే కాకుండా రానున్న రోజుల్లో చంద్రునిపై కాలుమోపే లక్ష్యం వైపు దూసుకెళ్తున్న ఇస్రోకు అభినందనలు తెలిపారు. ఇస్రో విజయాల స్ఫూర్తితో విద్యార్థులు గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదగాలన్నారు. గాదెరుఖ్మారెడ్డి పాఠశాల అంటేనే సక్సెస్ కు మారుపేరన్నారు. తక్కువ ఖర్చుతో బ్యాటరీ సైకిళ్ళు, ఇతర వస్తువులు తయారుచేసి మానుకోటకు గర్వకారణంగా నిలిచిన విద్యార్థులను, ప్రోత్సహించిన ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు.ఇంకా ఈకార్యక్రమం లో పాఠశాల డైరెక్టర్లు రీనాగోపికృష్ణ, రజితామాధవ్, గంగాధరి బాలరాజు, రఘు, హరిప్రసాద్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# పెంకు కార్మికుల వేతనాలను పెంచాలి.

**పెంకు కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి.**

**పెంకు కార్మికులకు మెరుగైన వేతన ఒప్పందం చేయాలి.**

**తెలంగాణ టైల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఆరెళ్ళి కృష్ణ.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జనవరి 29

మహబూబాబాద్ జిల్లాల్లో గల పెంకు ఫ్యాక్టరీలలో పనిచేస్తున్న కార్మికుల గత సంవత్సరం వేతన ఒప్పందం డిసెంబర్ 31 తో ముగిసింది. మరల 2025 సంవత్సరం వేతన ఒప్పందం జరగాల్సి ఉంది. ఈ వేతన ఒప్పందంకై డిసెంబర్ 13న యూనియన్ తరఫున పెంకు పరిశ్రమ యజమానులకు డిమాండ్ నోటీసు ఇవ్వడం జరిగింది. ఈ డిమాండ్ నోటీస్ ఆధారంగా యజమానులు అరకురా చర్చలకు వచ్చి వేతన ఒప్పందంకై సరైన రీతిలో సానుకూలంగా స్పందించినందున పెంకు కార్మికుల మెరుగైన వేతన ఒప్పందంకై ఈ రోజున బయ్యారంలో యజమానుల మొండి వైఖరిని నిరసిస్తూ పెంకు కార్మికులు ప్రదర్శన జరిపి తాసిల్దార్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తెలంగాణ టైల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఆరెళ్ళి కృష్ణ మాట్లాడుతూ.... ప్రస్తుతం మార్కెట్లో నిత్యవసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగి సామాన్యులకు అందుబాటులో లేకుండా ఉన్నటువంటి పరిస్థితిలో వరల్డ్ లేబర్ ఆర్గనేషన్ కార్మికుల నెలసరి జీతాల విషయంలో కనీస వేతనాలు 26,000 రూపాయలు ఉండాలని వరల్డ్ లేబర్ ఆర్డినేషన్ చెప్పడం జరిగింది. దాన్ని దృష్టిలో పెట్టుకొని యజమానులు వేతనాల పెంపుకై ముందు రావాలని అలానే ఫ్యాక్టరీ యాక్ట్ ప్రకారం కార్మికులకు సదుపాయాలు కల్పించాలని అలానే వైద్య సదుపాయాలు కల్పించాలని




చట్ట ప్రకారం సెలవులు అమలు చేయాలని పిఎఫ్ ఈఎస్ఐ కార్మికులందరికీ ప్రావిడెంట్ ఫండ్ సౌకర్యం ఈఎస్ఐ సౌకర్యాలు అమలు చేయాలని అలానే భవన నిర్మాణ కార్మికులకు వర్తించే సౌకర్యాలు అన్ని అమలు చేయాలని వారు కోరారు. ఇప్పటికైనా పెంకు పరిశ్రమ యజమాను వెంటనే స్పందించి వేతన ఒప్పందంపై ముందుకు రావాలని కోరారు. లేనియెడల సమ్మె చేయాల్సి వస్తుందని దీనికి బాధ్యులు యజమానులే వైత్సవలసి వస్తుందని ఆయన తెలియజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో తెలంగాణ టైల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షులు బి రామ్ సింగ్ ప్రధాన, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్కే మదార్, నాయకులు మూతి రాంబాబు, ఎస్ దుర్గాప్రసాద్, ఎస్ రాంబాబు, భుక్య లింగయ్య, శ్రీరాములు, స్వరూప, వెంకట్ రామ్, బుగ్గ రవి, శివ, శంకర్, దుర్గా, ఆదినారాయణ, లింగయ్య, కొమరయ్య, లక్ష్మీనారాయణ, సత్తిబాబు, సత్యవతి, సంక్రు, సారయ్య, పాల్గొన్నారు.



## వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో
## పదవీ విరమణ పొందిన వాకర్స్ కౌన్సిలర్లకు ఘన సన్మానం

(జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి జనవరి 29)

హుజురాబాద్: హుజురాబాద్ వాకర్స్ అసోసియేషన్ కమిటీ ఆధ్వర్యంలో తాజా మాజీ బల్దియా పాలకవర్గ వాకర్ సభ్యులకు బుధవారం ఘనంగా సన్మానం జరిగింది. ముందుగా పురపాలక సంఘం తాజా మాజీ చైర్పర్సన్ దంపతులు గందె రాధిక శ్రీనివాస్, వైస్ చైర్ పర్సన్ దంపతులు కొలిపాక నిర్మల శ్రీనివాస్, తాజా మాజీ కౌన్సిలర్లు ప్రతాప్ తిరుమల్ రెడ్డి, అపరాజ ముత్యం రాజు, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, పైళ్ళ వెంకటరెడ్డి, ఉజ్మా నూరిన్ ఇమ్రాన్, ముక్క రమేష్, గనిశెట్టి ఉమామహేశ్వర్, కేసిరెడ్డి లావణ్య నరసింహారెడ్డిలతో పాటు పురపాలక సంఘము జవాన్ జిల్లా ఉత్తమ అవార్డు పొందిన సందర్భంగా ప్రతాప రాజుకు వాకర్స్ ఆసోసియేషన్ నాయకులు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. హుజురాబాద్ వాకర్స్ అసోసియేషన్ పురపాలక సంఘం తరపున పాలకవర్గ సభ్యులు ఎల్లవేళలా అన్ని విధాల సహాయ సహకారాలు అందించారని అదేవిధంగా మళ్ళీ వచ్చే పాలకవర్గం కూడా అందించాలని ఈ సందర్భంగా వాకర్స్ నాయకులు ఆకాంక్షించారు. హుజురాబాద్ పట్టణ అభివృద్ధికి వాకర్ అసోసియేషన్ తరపున అన్ని విధాలుగా సహాయ సహకారాలు ఉంటాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, సామాజిక కార్యకర్త వర్ధినేని రవీందర్ రావు, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు వి గోవర్ధన్, శ్రీనివాస్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు శిల్పి శ్రీనివాస్, ఎండి మతిన్, మండల యాదగిరి, ఏం రాజేందర్, వేణు తదితరులతో పాటు పీడీ కొన్నె రాజిరెడ్డి, వేల్పుల రత్నంతో పాటు వాకర్స్ సభ్యులు పలువురు పాల్గొన్నారు.




## కేడిసిసి బ్యాంక్ నందు
## ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా చెక్కు అందించారు

**బ్యాంకు ఖాతాదారులు ప్రధానమంత్రి జీవనజ్యోతి మరియు సురక్ష బీమా యోజన ఇన్సూరెన్స్ చేయించాలి.విశాల సహకార సంఘం అధ్యక్షులు శ్రీపతి రవీందర్ గౌడ్**

జనసముద్రం న్యూస్ హన్మకొండ జనవరి29:

ఎల్కతుర్తి మండల కేంద్రంలోని కేడిసిసి బ్యాంక్ నందు ప్రధానమంత్రి జీవనజ్యోతి రు.2,00,000 భీమా చెక్కును నామినీకి బ్యాంకు డైరెక్టర్ విశాల సహకార సంఘం అధ్యక్షులు శ్రీపతి రవీందర్ గౌడ్ మరియు బ్యాంక్ మేనేజర్ మంద స్రవంతి తో కలిసి అందజేసినారు.ఈ సందర్భంగా రవీందర్ గౌడ్ మాట్లాడుతూ గత కొన్ని రోజుల క్రితం మరణించిన చింతలపల్లి గ్రామానికి చెందిన హింగె అశోక్ కే డి సి సి బ్యాంకులో ఖాతాదారుడుగా ఉండి ప్రధానమంత్రి జీవనజ్యోతి ఇన్సూరెన్స్ చేసి ఉన్నందున ఖాతాదారుడు మరణించడం వలన అతని భార్య అయిన నామిని గా ఉన్నందున హింగే పద్మకి రెండు లక్షల రూపాయల చెక్కును అందజేసినారు ఇది వారి కుటుంబానికి ఎంతో కొంత సహకారంగా ఉంటాదని తెలియజేశాను.కావున బ్యాంకు ఖాతాదారులు ప్రతి ఒక్కరు తప్పకుండా బీమా పథకం అయినా ప్రధానమంత్రి జీవనజ్యోతి మరియు సురక్ష బీమా యోజన పథకానికి 456 రూపాయలు చెల్లించి ఇన్సూరెన్స్ చేయించుకోగలరు అని తెలియజేసినారు.ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ మంద స్రవంతి ఫీల్డ్ ఆఫీసర్ మోడం ప్రవీణ్ మరియు బ్యాంక్ అధికారులు ఖాతాదారులు పాల్గొన్నారు.

# డిండి రజక సంఘం ఆర్థిక సాయం

జనసముద్రం జనవరి 29: డిండి:–
నల్లగొండ జిల్లా డిండి మండల కేంద్రంలోని రజక కుటుంబానికిచెందిననల్లగంతుల రాములు మంగళవారం మృతి చెందడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక రజక సంఘం తరపున ఆర్థిక సాయంగా 5000 రూపాయలు మృతుని కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షులు నల్లగంతుల పురుషోత్తంమరియుసంఘంసభ్యులుబాలయ్య,నల్లగంతుల వెంకటయ్య,శ్రీను,రాములు, తిరుపతయ్య,నారయ్య, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ సేన జయంతి వేడుకలకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించాలి..

## ఫిబ్రవరి 15న సేవాలాల్ మహారాజ్ 286 జయంతి వేడుకను జయప్రదం చేయండి

జనసముద్రం న్యూస్ జనవరి 29
మహబూబాబాద్ జిల్లా, బయ్యారం మండల కేంద్రంలో లంబాడి కుల సంఘాల ఆధ్వర్యంలో శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ ఫిబ్రవరి 15వ తారీఖున 286వ జయంతి వేడుకలకు జరుపుకోవాలని సేవాలాల్ సేన లంబాడీలఐక్యవేదిక ఎల్ఐవి ఎల్ హెచ్ పి ఎస్ నంగారాభేరి కుల సంఘాల ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కుల సంఘ నాయకులు మాట్లాడుతూ, సంత్ సేవాలాల్ మహారాజ్ ఫిబ్రవరి 15 కు సెలవు దినంగా ప్రకటించాలని అలాగే ప్రభుత్వం గతంలో అధికారికంగా ఎలా జరిపేదో నేడు ఈ ప్రభుత్వం కూడా అలాగనే అధికారికంగా శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని జరపాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ జయంతికి సంబంధించిన కార్యక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వమే నిధులు కేటాయించి అధికారింగా జరపాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో బంజారా కుల సంఘ నాయకులు ధరావత్ నాగు నాయక్,బాణోత్ రాజేష్ మాజీ సర్పంచ్ వాంకుడోత్ జగన్ నాయక్ ,లైవ్ మండల అధ్యక్షుడు శ్రీను నాయక్, సేవాలాల్ సేన మాజీ మండల అధ్యక్షుడు ఇస్లావత్ వీరన్న, నాయక్ సేవాలాల్ ఉద్యోగ సేన రాష్ట్ర నాయకుడు అజ్మీరా సునీల్ నాయక్,బయ్యారం మండల మాజీ ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్ విద్యార్థి విభాగ నాయకుడు రేవంత్ నాయక్ లంబాడి సంఘ నాయకులు గోపాల్ నాయక్ ప్రసాద్ నాయక్ వెంకటేష్ నాయక్ కోటేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు..

# మెరిసిన బంగారు తేజం...

- 10 కిలోమీటర్లు 34 నిమిషాల్లో...
- తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ క్రీడోత్సవాల్లో మానుకోట జిల్లాకు బంగారుపతకం..
- అభినంధించిన మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ జనవరి 29
మహబూబాబాద్ జిల్లా పోలీస్ శాఖలో ఏఆర్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న లింగన్న కరీంనగర్ లో జరుగుతున్న మూడవ తెలంగాణా రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్‌లోపదికిలోమీటర్లపరుగుపందెంలో బంగారుపతకాన్ని గెలుచుకున్నారు. కేవలం 34నిమిషాల్లోనే పదికిలోమీటర్ల పరుగును పూర్తి చేసి బంగారు పతకాన్ని సాధించారు. విజేతగా నిలిచిన ఏఆర్ కానిస్టేబుల్ లింగన్నను మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్ అభినందించారు.

# జర్నలిస్టులకు ఉచిత ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలి

## తెలంగాణా జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్.షానూర్ డిమాండ్



యాదాద్రి భువనగిరి జిల్లా (జనవరి.29)
జనసముద్రం న్యూస్ ఆత్మకూరు:–తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు ఉచిత ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పించాలని తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం రోజున ఆత్మకూరు మండల కేంద్రంలో టీజేయు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నిత్యం వార్త సేకరణలో భాగంగా వర్కింగ్ జర్నలిస్ట్ లు ప్రమాదాలకుమరియుఅనారోగ్యాల బారిన పడుతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని వర్కింగ్ జర్నలిస్టులకు కార్పొరేట్ హాస్పిటల్లో ఉచిత వైద్యం అందించాలని మరియు అనారోగ్యంతో లేదా ప్రమాదాల ద్వార మృతి చెందితే వారి కుటుంబానికి రూ.25 లక్షలు ఎక్స్‌గ్రేషియో ఇవ్వాలని,కుటుంబంలో ఒకరికి ప్రభుత్వం ఉద్యోగం కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీజేయు జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం మల్లేష్,ఆత్మకూరు మండల అధ్యక్షులు గడ్డం నాగరాజు,టీజేయు జిల్లా మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు దంతూరి సుమలత పాల్గొన్నారు.

# శ్రీ కొమురవెల్లి మల్లన్న స్వామిని దర్శించుకున్న ఘట్కేసర్ మున్సిపల్ మాజీ చైర్పర్సన్



మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జనవరి.29)
జనసముద్రం న్యూస్ ఘట్కేసర్:–
శ్రీ కొమురవెల్లి మల్లన్న స్వామి వారిని మరియు శ్రీ కొండ పోచమ్మ అమ్మవారిని కుటుంబ సామెతంగా దర్శనం చేసుకొని ప్రత్యేక పూజాలు చేసిన ఘట్కేసర్ మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్.

# విద్యుత్ వైర్ తెగి పడి మహిళకు తీవ్ర గాయాలు



మహబూబాబాద్ జిల్లా జనసముద్రం న్యూస్
రిపోర్టర్ గంగారం జనవరి 29
గంగారం మండల కేంద్రంలోని హాస్టల్ గుంపు జెజ్జరి రమేష్ భార్య సుశీల వాళ్ళ తల్లి పేనక సారక్క వయస్సు 60 సం.రాలు స్వగ్రామం ములుగు దగర దుబ్బగుడెం అల్లుడూ బిడ్డకు ఇద్దరు కవల పిల్లలు కాగా ఆ పిల్లలను చూసుకోవడానికి వచ్చి గంగారం లో ఉంటుంది ఈ రోజు పిల్లల ను సమీప అంగన్వాడి సెంటర్ కు పంపి తిరిగి వస్తున్న క్రమంలో పైన ఉన్న విద్యుత్ వైర్ మీద పిచ్చుక వాళడంతో ఒక్కసారిగా కరెంట్ షాట్ సర్క్యూట్ అయి తీగ తెగి సారక్క మీద పడడంతో వీపు మీద చేతుల మీద పడి కాలి తీవ్ర గాయాలు అయి అపస్మారక స్థితిలోకి వెళ్లింది అక్కడే ఉన్న శిద్దబోయిన రమేష్ పోలీసు కానిస్టేబుల్ సిపిఆర్ చేయడంతో స్పృహ వచ్చిన మహిళను వెంటనే 108 లో వరంగల్ హాస్పిటల్ కు తరలించినట్లు ఆమె కుటుంబ సభ్యులు తెలిపారు

# పాఠశాల విద్యార్థులకు బహుమతులు అందజేత



జన సముద్రం న్యూస్ భీమారం జనవరి 29:
భీమారం మండల కేంద్రంలోని ఆర్కే పెల్లి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు వివిధ అంశాల్లో నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు భీమారం తహసిల్దార్ ఎం సదానందం విద్యార్థులకు బహుమతులు అందజేశారు, తహసిల్దార్ సదానందం మాట్లాడుతూ భీమారం గ్రామానికి చెందిన శ్రీనివాస్, సతీష్, శివ పాఠశాల విద్యార్థులకు వివిధ అంశాల్లో క్విజ్ పోటీలను నిర్వహించి వారి ప్రతిభను వెలికి తీసి బహుమతులు అందజేసినందుకు వారు అభినందిస్తున్న ట్టు తెలిపారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులుగా యండి జహాంగీర్, రాష్ట్ర కమిటీ సభ్యులుగా కొండమడుగు నర్సింహ,బట్టుపల్లి అనురాధ ఎన్నిక







యాదాద్రి భువనగిరి జిల్లా (జనవరి.29)
జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి:–సంగారెడ్డి పట్టణంలో ఈనెల 25 నుండి 28వ తేదీ వరకు నిర్వహించిన సిపిఎం తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులుగా యండి.జహాంగీర్,రాష్ట్ర కమిటీ సభ్యులుగా కొండమడుగు నర్సింహ,బట్టుపల్లి అనురాధ లు ఎన్నికైనట్లు జహాంగీర్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

ఈ సందర్భంగా జహంగీర్ మాట్లాడుతూ నాలుగు రోజులపాటు అత్యంత జయప్రదంగా రాష్ట్ర మహాసభలు జరిగాయని తెలంగాణ రాష్ట్రంలో రానున్న కాలంలో ఆర్థిక,సామాజిక సమస్యలతో పాటు కేంద్రంలోని మతోన్మాద బీజేపీ అనుసరిస్తున్న మనువాద,మతోన్మాద విధానాలతో పాటు కార్పొరేట్,ప్రైవేటీకరణ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు ఉధృతం చేయాలని నిర్ణయాలు తీసుకున్నామని తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై 55 రకాల తీర్మానాలను చేసి వాటి అమలు కోసం పోరాటాలు కొనసాగిస్తామని అన్నారు.ప్రధానంగా యాదాద్రి భువనగిరి జిల్లాలోని బస్వాపురం ప్రాజెక్టు తోపాటు ఇతర ప్రాజెక్టులపూర్తి కోసం నిధులు విడుదల చేయాలని,చిన్న నీటి వనరుల కోసం ఉన్న కాలువలు అన్నింటిని పూర్తి చేయాలని,మూసీ ప్రక్షాళన చేసి ప్రత్యామ్నాయంగా గోదావరి నది జలాలు అందించాలని,జిల్లాలో పరిశ్రమల ద్వారా వస్తున్న కాలుష్యాన్ని నివారించాలని,అత్యంత కీలకమైన ఎయిమ్స్ హాస్పిటల్ కు నిధులు కేటాయించి అన్ని రకాల వైద్యాన్ని అందించాలని,భూమి,కూలి,కార్మిక,కర్షక పోరాటాలను కూడా తీసుకొని మూడేళ్లపాటు ఉద్యమిస్తామని జహంగీర్ తెలియజేశారు.సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో తీసుకోబోవు పోరాటాలకు ప్రజలందరూ రాజకీయాల కతీతంగా కలిసి రావాలని వారు పిలుపునిచ్చారు.

# వైభవోపేతంగా సింగరాయ జాతర

-లక్షకు పైగా తరలివచ్చిన జనం
-సింగరాయ దేవుడికి మొక్కుల చెల్లింపులు
-దర్శనం కోసం బారులు తీరిన భక్తులు
-ఏసిపి సతీష్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు
-భక్తులకు తప్పని ఇక్కట్లు





జనసముద్రం న్యూస్ కోహెడ జనవరి 29:
( కోహెడ ప్రసాదరావు)
సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రానికి ఐదు కిలోమీటర్ల దూరంలోని ఎత్తైన గుట్టల్లో బుధవారం జరిగిన సింగరాయ జాతర కు లక్షలాదిమంది తరలివచ్చారు. చెట్లు చేమలతో కూడిన అటవీ ప్రాంతమంతా జనసముద్రంగా మారిపోయింది.

ప్రతి సంవత్సరము పుష్య శుద్ధ అమావాస్య రోజున ఉదయము నుండి సాయంత్రం వరకు ఒకరోజున జరిగే ఈ ప్రతాపరుద్ర సింగరాయ జాతర ఉదయం ఐదు గంటల నుండి భక్తుల రాక ప్రారంభమైంది. మండల కేంద్రం నుండి కూరెల్ల మీదుగా అలాగే తంగళ్ళపల్లి నుండి మరో మార్గంగా, బస్వాపూర్ నుండి గుట్ట అవతలి వైపు మార్గమగుండా ఈ జాతరకు భక్తులు తరలివచ్చారు. జాతరకు వెళ్లే రోడ్లన్నీ కిక్కిరిసిపోయాయి. ద్విచక్ర వాహనాలు కార్లు ఆటోలు లో భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. పలువురు కాలినడకన జాతరకు చేరుకున్నారు. జాతర స్థలం గుట్టలు చెట్లు మరోవైపు గలగల పారుతున్న సెలయేరు ప్రాంతమంతా తిరునాళ్లను మురిపించింది. వివిధ రకాల వస్తువుల విక్రయదారుల దుకాణాలు మిఠాయి దుకాణాలు వంటి విక్రయాలు జోరుగా సాగాయి. అంతకముందు ఇక్కడికి విచ్చేసిన భక్తులు గాజుల బండ దగ్గర ఉన్న సెలయేరులో పుణ్యస్నానాలను ఆచరించారు. పితృదేవతలకు తర్పణాలు వదిలారు. ఉత్తరాదిన మౌని అమావాస్యగా ప్రసిద్ధి పొందిన పవిత్ర దినంగా ఈరోజును పరిగణించడంలో భాగంగా పితృదేవతల ఆరాధన ముఖ్యంగా భావించి పితృదేవతల ఆరాధన గావించారు. తూర్పు నుండి పడమరకు ప్రవహించే అత్యంత మహిమాన్విత నది గా మ్రోగాయి తుమ్మెద వాగు ను ఇక్కడి జనం భావిస్తారు. ఇక్కడ సెలయేరులో స్నానమాచరిస్తే చర్మవ్యాధులు నయమవుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. అనంతరం అక్కడ నుండి మరో కిలోమీటర్ దూరంలో ఎత్తైన గుట్టలపై గల రెండు పెద్ద రాతిబండల గుహలో కొలువై ఉన్న స్వయంభువుగా వున్న లక్ష్మీ నరసింహ స్వామి కి ప్రత్యేక పూజలు గావించారు. సుమారు అర కిలోమీటర్ మేరకు భక్తులు క్యూ లైన్ లలో గంటల తరబడి వేచి ఉండాల్సిన దుస్థితి ఏర్పడింది. గతంలో కంటే ఈ ఏడు జాతరకు అధికంగా జనం తరలిరావడంతో రద్దీ పెరిగి కొంత తోపులాటకు దారితీసింది. ఏసీపి వాసాల సతీష్ ఆధ్వర్యంలో సీఐ శ్రీనివాస్, ఎస్సై అభిలాష్ లతోపాటు హుస్నాబాద్, మద్దూర్ మండలాలకు చెందిన సి.ఐ లు,ఎస్ ఐ లో తో పాటు పెద్ద సంఖ్యలో పోలీసులు ప్రత్యేక బలగాలకు చెందిన భద్రతా సిబ్బంది ఆధ్వర్యంలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకున్నారు. గతంలో కంటే ఈ ఏడు అధికంగా జనం తరలిరావడంతో చాలా మందిభక్తులు దర్శనం చేసుకోకుండానే వెనజరిగారు. పులగం వంటలతో వనభోజనాన్ని గావించారు. చిక్కుడు, టమాటా, వంకాయలతో కూడిన శాఖాహార వంటలను వండుకొని వనభోజనం గావించారు. పలువురు దాతలు వివిధ చోట్ల అన్నదాన సత్రములను ఏర్పాటు చేసి భక్తులకు భోజన సదుపాయము గావించారు. జాతర స్థలం ఎత్తయిన గుట్టల ప్రాంతం కావడం వల్ల చాలామంది భక్తులు వెళ్లడానికి ఇబ్బందులకు గురి అయ్యారు. జాతర స్థలం వరకు వెళ్లే రహదారిని చదును చేసిన దేవాలయం వెళ్లే కిలోమీటర్ మార్గము రాళ్ళు, పెద్ద పెద్ద రాతి బండలతో ఉండటం మూలంగా వయస్సు మళ్ళిన వారు వెళ్లడానికి ఇబ్బందులకు గురి అయ్యారు. పలువురు జారీ పడి గాయాల పాలు కావడం కనబడింది. జాతర స్థలంలో ఆరోగ్య కేంద్రం కార్యకర్తలు వైద్య సేవలు అందించారు. కూరెళ్ళ తంగళ్ళపల్లి గ్రామాల సరిహద్దు వివాదం చెలరేగడంతో జాతర నిర్వహణ వివాదంగా మారింది. దీంతో ఆర్డీవో రామ్మూర్తి ఆధ్వర్యంలో తహసిల్దార్ సురేఖ, డిప్యూటీ తాసిల్దార్ దేవేంద్ర, ఎంపీడీవో కిష్టయ్య లు జాతర ఏర్పాట్లను పర్యవేక్షించారు. అలాగే సిద్దిపేట జిల్లా దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ విజయలక్ష్మి, ఈవోలు శ్రీధర్ రెడ్డి, శ్రీనివాస్ లు అక్కడే మకాం వేసి భక్తులకు ఇబ్బందులు కలగకుండా చూశారు.

అర్చకులు శ్రీరంగంనరసింహమూర్తి పూజాదికాలు నిర్వహించారు. పలువురు ప్రముఖులు సందర్శించి పూజలు నిర్వహించారు. భక్తుల రద్దీ ఎక్కువ కావడంతో జాతరకు వచ్చిన జనం ఇబ్బందులకు గురి అయిన పోలీసులు సరియైన చర్యలతో సజావుగా కొనసాగింది.

# ఐ ఎన్ టీ యు సి మిల్లు డ్రైవర్ యూనియన్ అధ్యక్షులు చలిగింటి జానయ్య ఆధ్వర్యంలో గేట్ మీటింగ్



హుజుర్ నగర్ టౌన్
జనసముద్రం న్యూస్ జనవరి 29:
పార్ బాయిల్డ్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ వారు పార్ బాయిల్డ్ రైస్ మిల్ డ్రైవర్స్ నూతన అగ్రిమెంట్ విషయంలో నాన్చివేత ధోరణి సరికాదుఅనిINTUC నియోజకవర్గ అధ్యక్షులు బెల్లంకొండ గురువయ్య అన్నారు.
మిర్యాలగూడ రోడ్డుగోడమ్స్ ఆవరణం లో INTUCఅనుబంధ పార్ బాయిల్డ్ రైస్ మిల్ డ్రైవర్స్ యూనియన్ సమావేశం యూనియన్ అధ్యక్షులు సలిగంటి జానయ్య అధ్వర్యంలో గేట్ మీటింగ్ జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై బెల్లంకొండ గురువయ్య మాట్లాడుతూ 8 గంటల పని విధానాన్ని యదావిధిగా కోనసాగించాలని కోరారు.

నిత్యావసర ధరలకు అనుగుణంగా వేతనాల పెంపు ఉండాలని అన్నారు. 12గంటల పని విధాన ప్రస్తావన చర్చ వద్దు అని అన్నారు.ఈకార్యక్రమంలో.. యూనియన్ జనరల్ సెక్రటరీ మేకపోతుల వీరబాబు. కోశాధికారి కాకిలెటి సుబ్బారావు. సహయ కార్యదర్శి గడ్డం నాగరాజు. శీలం రాజు. మీసాల నరేష్. చల్ల శ్రీను. అమరబోయిన ప్రసాద్. సోమగాని బాలక్రిష్ణ. మోదాల సీతారాములు. పగిడి లింగయ్య. షేక్ జానిపాషా. చల్ల లక్ష్మినారాయణ. బొడ్డ వీరయ్య. ఆకుల వెంకటేశ్వర్లు. తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థానాలను అధిరోహించాలని సూచించారు.



కొడంగల్ మండల్
జనవరి 29 జనసముద్రం న్యూస్.
బహదూర్ పుర ఎంఐఎం ఎమ్మెల్యే ముబీన్ పదో తరగతి ఉర్దూ మీడియం30 మంది విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ మెటీరియల్ ను అందించారు.
బుధవారం కొడంగల్ లోని పార్టీ కార్యాలయంలో పార్టీ కొడంగల్ నియోజకవర్గ అధ్యక్షులు ఎఎస్బీ.గుల్షన్ ఆధ్వర్యంలో కార్పొరేటర్ ఖాదర్ తో కలిసి విద్యార్థులకు అందించి మాట్లాడారు.
విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థానాలను అధిరోహించాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ మెటీరియల్ ను అందిస్తున్నా... కొడంగల్ లో మాత్రం పాఠశాలలో విద్యార్థులకు పంపిణీ చేసేందుకు అనుమతి ఇవ్వకపోవడం ఏంటని ప్రశ్నించారు. జిల్లా పరిషత్ బాలికల పాఠశాల హెచ్ఎం రాంరెడ్డి పై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. అదే విధంగా పార్టీ అధ్యక్షులు అసదుద్దీన్ ఓవైసి దృష్టికి తీసుకెళ్లి అసెంబ్లీ లో ప్రస్థావిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు షేక్ రూమన్, ఎండీ.సర్తజ్ హుసేన్, ఎండీ. సైఫన్, ఎండీ. అజహర్, సయ్యద్ ముస్తఫా, ఎండీ. మూర్తజా, షేక్ అహ్మద్, ఎండీ. ఖాలీద్, ఎండీ.దానిష్, ఎండీ. రెహాన్, ఎండీ. సమీర్, షేక్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు కష్టపడే తత్వాన్ని అలవర్చుకొని అనుకున్న లక్ష్యాన్ని సాధించాలి

- విద్యతోనే బంగారు భవిష్యత్తు
- పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోంది
- ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్



ఖానాపూర్ నియోజకవర్గం
జనసముద్రం న్యూస్ జనవరి 29

ఉట్నూర్ : విద్యతోనే సమాజంలో గుర్తింపు లభిస్తుందని,విద్యార్థులు క్రమశిక్షణతో పాటు కష్టపడే తత్వాన్ని అలవర్చుకొని ఉన్నత చదువులపై దృష్టి సారించాలని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు.
బుధవారం ఉట్నూరు మండల కేంద్రంలోని ఆశ్రమ బాలుర పాఠశాలలో, లాల్ టేక్డిలోని గిరిజన సంక్షేమ కళాశాలతో పాటు యేందా గ్రామంలోని ఆశ్రమ పాఠశాలలో నూతన అదనపు గదులు,వంట గదుల భవన నిర్మాణాలకు ఎంపీ గోడం నగేష్ తో కలిసి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలు,కళాశాలపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతుందని పేర్కొన్నారు.నాణ్యమైన ప్రమాణాలతో కూడిన విద్యతోపాటు మంచి భోజనాన్ని అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే కాస్మోటిక్ చార్జీలను చార్జీలను పెంచిందన్నారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలను రూపొందించి, పేదలకు కార్పొరేట్ స్థాయి విద్య అందేలా పకడ్బందీగా చర్యలు చేపడుతుందని అన్నారు.
ఉపాధ్యాయుల సూచనలను విద్యార్థులు అనుసరిస్తే జీవితంలో విజయాలు వరిస్తాయన్నారు.
ఈ కార్యక్రమంలో అధికారులు, ఉపాధ్యాయులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి హుజురాబాద్ పట్టణ,మండల శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

- మండలానికి ఒక ఊరిలోనే సంక్షేమ పథకాలని కాంగ్రెస్ మేనిఫెస్టో లో ఎందుకు పెట్టలేదు..
- దేశద్రోహ,అర్బన్ నక్సలైట్లకు అవార్డులు ఎందుకు ఇవ్వాలి....




(జనసముద్రం న్యూస్
కరీంనగర్ ప్రతినిధి జనవరి 29)

భారతీయజనతా పార్టీ హుజూరాబాద్ పట్టణ,మండల శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దగ్ధం చేయడం జరిగింది.
ఈ సందర్భంగా బిజెపి హుజూరాబాద్ పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు మాట్లాడుతూ ఎంతోమంది పోలీసులను, జాతీయవాదులను చంపిన నరహంతక నక్సలైట్లకు మద్దతుగా పాటలు పాడిన గద్దర్ కి పద్మశ్రీ అవార్డు ఎందుకు ఇవ్వాలని ప్రశ్నించడం జరిగింది.
ప్రజాస్వామ్యంపై నమ్మకం లేని వ్యవస్థలో పనిచేసి ఎంతోమంది యువకులను అడవుల బాట పట్టించిన గద్దర్ఎందరోతల్లులకడుపుకోతకు కారణమయ్యాడు.
దేశానికి వ్యతిరేకంగా నిరంతరం పనిచేసిన గద్దర్ కి అవార్డుల ఎలా ఇస్తారని ప్రశ్నించిన బండి సంజయ్ మాటల్లో ఎలాంటి తప్పు లేదని,బండి సంజయ్ దిష్టిబొమ్మను తగలబెట్టిన కాంగ్రెస్ నాయకులకు సిగ్గు శరం లేవని,ఎప్పుడూ దేశ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడే శక్తులకు వంతపాడడం కాంగ్రెస్ పార్టీకి అలవాటేనని విమర్శించారు.
మందకృష్ణ మాదిగ కి పద్మశ్రీ అవార్డు వచ్చినందుకు కాంగ్రెస్ పార్టీకి మింగుడు పడటం లేదని అన్నారు.
బడుగు బలహీన వర్గాల నిమ్నవర్గాలకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు వ్యతిరేకంగా ఉంటుంధన్నారు.
ఎన్నికలైన ఏడాది తర్వాత ప్రజల్ని ఇంకా మోసం చేస్తుంది...
మండలానికి ఒక్క ఊరిలోనే పథకాలు అని ఎన్నికల మ్యానిఫెస్టోలో ఎందుకు పెట్టలే.
కాంగ్రెస్ ఎన్నికల వాగ్దానాలు హామీలను అమలు చేయడంలో విఫలమైందని, నాలుగు గ్యారెంటీలను పైలెట్ ప్రాజెక్టు కింద అమలు చేస్తామన్న కాంగ్రెస్ సర్కార్ వైఖరిపై బిజెపి శ్రేణులు భగ్గుమన్నారు. వంద రోజుల్లోనే హామీలు అమలుచేస్తామని మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కారు..వన్ ఇయర్ తర్వాత వన్ విలేజ్ అనడం తెలంగాణ ప్రజలకు వెన్నుపోటు పొడవడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలానికి ఒక్క గ్రామాన్ని యూనిట్గా తీసుకొని ఆ గ్రామంలో 4 పథకాలను అమలు చేస్తాం' అని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చేసిన వ్యాఖ్యలపై ఈ సందర్భంగా ఆగ్రహం వ్యక్తంచేశారు. అన్నీ ఇస్తామని మభ్యపెట్టి ఏడాది తర్వాత ఒక్క గ్రామమే అని పేర్కొనటం సర్కార్ దిగజారుడుతనానికి నిదర్శనమని మండిపడ్డారు. ప్రతి మండలం, ప్రతి గ్రామంలోని ప్రతి ఇంటా అబద్ధపు హామీలు ఊదరగొట్టి, గద్దెనెక్కి నాన్చి ఇప్పుడు మండలానికి ఒక గ్రామంలోనే పథకాలను ప్రారంభించడం ఎంతవరకు సమంజసమని నిలదీశారు.
ఇది ముమ్మాటికి కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేయటమే అన్నారు.మండలానికి ఒక ఊరు అనే మోసపూరిత విధానాన్ని పక్కన పెట్టి అన్ని గ్రామాల్లో స్యాచురేషన్ పద్ధతిలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులను ప్రజలు తరిమికొట్టే పరిస్థితులు వస్తాయని హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ రావుల వేణు,హుజురాబాద్ పట్టణ మాజీ అధ్యక్షులు గంగిశెట్టి రాజు,సీనియర్ నాయకులు కొలిపాక శ్రీనివాస్,నాంపల్లి సుమన్,నరాల రాజశేఖర్,తిప్ప బత్తిని రాజు, తూముల శ్రీనివాస్,యాళ్ళ సంజీవరెడ్డి,పోతుల సంజీవ్,గంట సంపత్,పుల్లూరి శ్రీకాంత్, పల్లెని దేవేందర్ రావు, గుర్రం సంతోష్, కుసుమ సమ్మయ్య, తెలుకుంట్ల శ్రీనివాస్,మాడిశెట్టి చందర్,ఆవుల సదయ్య,తాళ్లపల్లి దేవేంద్ర,మాటూరి స్వర్ణలత,కెక్కెర్ల రేణుక,యాట రాజేష్,పల్లె వీరయ్య, హృతిక్, ములుగురి రాజు,చెత్తార్ సింగ్, కార్తీక్, రాపాక రాజు,నీలం రవీందర్, గంధం అనిల్,తాళ్లపల్లి హరీష్, మండల నాయకులు నరేడ్ల ప్రవీణ్ రెడ్డి,నరేడ్ల చైతన్య రెడ్డి,మండల సాయిబాబా,చిదురాల రాణి,రెడ్డి కొన్ని ప్రవీణ్, ప్రసన్నారెడ్డి, పూర్ణచందర్,తాళ్లపల్లి శ్రీనివాస్, గణేష్, ప్రశాంత్ బైరెడ్డి,సంపత్ రెడ్డి, బంటు,నవీన్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బాధితులతో ఎమ్మెల్యే మరి రాజశేఖర్ రెడ్డి మరియు కార్పొరేటర్ మేకల సునీత రామ యాదవులు హైడ్రా కమిషనర్ రంగనాథ్ ను కలిశారు





మల్కాజ్గిరి జనసముద్రం న్యూస్ 28:
మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రామ యాదవ్ తో కలిసి బుధవారం చిన్మయ మార్గం కాలనీవాసులు హైడ్రా కమిషనర్ రంగనాథులు కలిశారు. ఇటీవల మీరు మిర్జాగూడ చిన్మయి మార్గ్ అసోసియేషన్ ప్రతినిధులు 66 ఫీట్ల మాస్టర్ ప్లాన్ ఉందని దానికి అనుగుణంగా రోడ్డు ఆక్రమణలకు పాల్పడ్డ ఇళ్లను కూల్చివేయాలని హైడ్రా ను ఆశ్రయించారు. స్పందించిన హైడ్రా బృందం కొద్ది రోజుల క్రితం చిన్మయి మార్గ్ కు వచ్చి రోడ్డు ఆక్రమణలకు గురైన ఇళ్లను గుర్తించి మార్కింగ్ చేసి వెళ్లారు. దీంతో బాధితులు బుధవారం మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మరియు స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రామ్ యాదవ్ లతో కలిసి హైడ్రా కమిషనర్ ను కలిశారు. పాము దశాబ్ద కాలం నుంచి ఇల్లు నిర్మించుకొని చిన్మయి మార్గ్ ప్రాంతంలో నివాసముంటున్నామన్నారు ముమ్మాటికి 66 ఫీట్ల రోడ్డు లేదని స్పష్టంగా హైడ్రా కమిషనర్ రంగనాథ్ కు తెలిపారు. సానుకూలంగా స్పందించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్ త్వరలో సమావేశం ఏర్పాటు చేసి వాస్తవాలు తెలుస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేకల రాము యాదవ్ మరియు చిన్మై మార్గ్ ప్రజలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## జన్నారం కారు డ్రైవర్ పై ఫారెస్ట్ అధికారులు అక్రమంగా కొట్టారంటూ జన్నారం ఆర్టీసీ బస్టాండ్ ఎదుట రాస్తారోక చేసిన వివిధ పార్టీలా నాయకులు



జనసముద్రం న్యూస్ జన్నారం.
జనవరి 29

బుధవారం రోజున మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలో ఈరోజు తెల్లవారుజామున జన్నారం మండలానికి చెందిన కార్ డ్రైవర్ సుమారు రెండున్నర గంటల ప్రాంతంలో కరీంనగర్ కిరాయి రావడంతో కారును తీసుకొని బయలుదేరాడు అనంతరం తపాలాపూర్ చెక్ పోస్ట్ వద్ద కారును ఆపేసి ఫారెస్ట్ అధికారులు ఎటు వెళ్తున్నావు నువ్వు ఈ రాత్రి ఎక్కడికి పోతున్నావు అంటూ బెదిరింపులకు గురి చేయడంతో అతను నేను జన్నారం నుండి కరీంనగర్ ఎమర్జెన్సీ కిరాయి వచ్చిందని చెప్పగా ఫారెస్ట్ చెక్ పోస్ట్ వద్ద ఉన్న అధికారులు అతనిని బెదిరించి అతని యొక్క మొబైల్ తీసుకొని ఇష్టం వచ్చిన రీతిలో ఆక్రమంగా కొట్టారు అంటూ నేడు జన్నారం ఆర్టిసి బస్టాండ్ సమీపంలో రోడ్డుపై వివిధ సంఘాల నాయకులు అందరూ పాల్గొని రోడ్డుపై ఆర్టీసీ బస్టాండ్ ముందర బైఠాయించి ధర్నా చేయడంతో లక్షెట్టిపేట సిఐ నరేందర్ జన్నారం ఎస్సై రాజా వర్ధన్ హుటీ హుటిన సంఘటన స్థలానికి చేరుకొని ఎవరైతే కారు డ్రైవర్ పై ఫారెస్ట్ అధికారులు ఆక్రమంగా కొట్టినారు వారిపై చట్టపరమైన కేసులు పెట్టి డ్రైవర్ కు తగిన న్యాయం చేస్తా మనీ హామీ ఇవ్వడంతో రాస్తారోక విరమించరూ

# మృతురాలి కుటుంబానికి డిండి చేయూత టీం ఆర్థిక సాయం



జనసముద్రం జనవరి 29: డిండి :
నల్లగొండ జిల్లా డిండి మండల కేంద్రంలోని 28 మంది గ్రూపుగా ఏర్పడి యువత చేయూత అనే నినాదంతో డిండి గ్రామంలో ఎవరు మరణించిన కుల,మత బేధం లేకుండాప్రతిఒక్కరికిఏదో ఒక విదంగా సహకరించాలన్న దృఢ సంకల్పంతో మృతుల కుటుంబాలకు గత కొన్ని సంవత్సరాలుగా ఆర్థిక సాయం చేస్తున్నారు.మండల కేంద్రానికి చెందిన
ఎత్తపు ఈదమ్మ బుధవారం మరణించడంతో యువత చేయూత టీం సభ్యులైనటువంటి బొల్లె శైలేష్,మునగపాటి శ్రీను,పున్న దినేష్ లు ఈదమ్మ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి 10,000 /- రూపాయలను ఆర్థిక సాయంగా అందజేశారు.

## లక్ష డప్పుల,వెయ్యి గొంతులక కార్యక్రమన్ని విజయవంతం చేద్దాం రండి.. మండల అంబేద్కర్ సంఘుల ప్రధాన కార్యదర్శి కోస్గి కుమార్...



జనసముద్రం న్యూస్ జనవరి29

అంబేద్కర్ విగ్రహం వద్ద రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ ను అమలు చేయాలని మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు లక్ష డప్పులు వెయ్యి గొంతుల కళా ప్రదర్శన కార్యక్రమంలో ప్రతి ఒక్క మాదిగ బిడ్డ చంకన డప్పు వేసుకొని ఫిబ్రవరి 7న హైదరాబాద్ తరలి రావాలని చౌడాపూర్ మండల అంబేద్కర్ సంఘం ప్రధాన కార్యదర్శి కోస్గి కుమార్ పిలుపునిచ్చారు.డాక్టర్ బాబాసాహెబ్అంబేద్కర్సామాజికంగా,ఆర్థికంగా,రాజకీయంగా, అంటరానితనంతో బాధపడుతున్న కులాలను షెడ్యూల్ కులాలుగా రాజ్యాంగంలో పొందుపరిచి షెడ్యూల్ కులాలలో ఉన్న 59 కులాలు అభివృద్ధి చెందాలని విద్యా,ఉపాధి,రాజకీయ రంగాలలో రిజర్వేషన్లను కల్పించడం జరిగింది.అలాంటి రిజర్వేషన్ ఫలాలు షెడ్యూల్ కులాలలోని ఒక కులానికి పరిమితమవుతున్న నేపథ్యంలో రిజర్వేషన్ ఫలాలు షెడ్యూల్ కులాలలోని అన్ని కులాలకు జనాభా ప్రాతిపదికన అందాలనే సామాజిక న్యాయం కొరకు ఎస్సీ వర్గీకరణ చేయాలని గత 30 సంవత్సరాలుగా మందకృష్ణ మాదిగ నిరంతర పోరాటం చేయడం జరిగింది.నిరంతర పోరాట ఫలితంగా ఎస్సీ వర్గీకరణ అనేది సామాజిక న్యాయం అని చెప్పి సుప్రీంకోర్టు రాష్ట్రాలు వర్గీకరణను అమలు చేసుకోవచ్చని తీర్పు ఇవ్వడం జరిగింది.ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మందకృష్ణ మాదిగ ఫిబ్రవరి 7న లక్ష డప్పులు వెయ్యి గొంతుల కళా ప్రదర్శన కార్యక్రమానికి పిలుపునిచ్చిన సందర్భంగా ప్రతి ఒక్క మాదిగ బిడ్డ చంకన డప్పు వేసుకొని హైదరాబాదు తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోస్గి కుమార్ కోరడం జరిగింది.

# రెండవ విడత దళిత బంధు విడుదలపై హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ నాయకులు




(జనసముద్రం న్యూస్ జనవరి 29
కరీంనగర్ ప్రతినిధి హుజురాబాద్)

హుజరాబాద్ లో దళిత బంధు రెండవ విడత విడుదల పై హర్షం వ్యక్తం చేసిన హుజురాబాద్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు మరియు కాంగ్రెస్ నాయకులు. .ఈ యొక్క సందర్భంగా మొదటగా అంబేద్కర్ విగ్రహం కు పూల మాల వేసి సియం రేవంత్ రెడ్డి ,మరియు ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, రాష్ట్ర రవాణాశాఖ మంత్రి వర్యులు పోన్నం ప్రభాకర్ ,జిల్లా ఇంఛార్జి కవ్వంపల్లి సత్యనారాయణ, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి శ్రీ వొడితల ప్రణవ్ బాబు కి పాలాభిషేకం చేయడం జరిగింది..
ఈ సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గ దళితులు అందరూ ఎల్లా వేళలా కాంగ్రెస్ పార్టీకి రుణపడి ఉంటారు అని యూత్ కాంగ్రెస్ నాయకులు చల్లూరి రాహుల్ అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు , మహిళా కాంగ్రెస్ నేతలు,సోషల్ మీడియా నాయకులు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు మరియు దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నడం జరిగింది...

# మందకృష్ణకు మద్దతునిద్దాం - వర్గీకరణ సాధిద్దాం :బీసీ నేత దరువు అంజన్న



ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ జనవరి 29
ఆది జాంబవంతుని వారసులు ఈ దేశ మూలవాసులైన మాదిగలు వెనుకబడ్డ మాట వాస్తవమని బీసీ కవులు కళాకారులు మేధావుల ఐక్యవేదిక కన్వీనర్ దరువు అంజన్న అన్నారు.
జన్నారం లో జరిగిన పత్రిక విలేకరుల సమావేశంలో అంజన్న మాట్లాడుతూ
మాదిగ,మాదిగ ఉప కులాల బతుకుల్లో వెలుగులు నింపాలన్న ఆశయంతో 1994 లో ప్రకాశం జిల్లా ఈదుమూడి గ్రామంలో మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో మొదలైన దండోరా ఉద్యమం నేటికీ 30 సంవత్సరాలు పూర్తి కావస్తున్నదని,
ఇప్పటివరకు వేసిన అన్ని కమిషన్లు ఎస్సీ ఎ బి సి డి వర్గీకరణ జరగవలసిందే అని చెప్పినప్పటికీ, సుప్రీంకోర్టు సైతం ఆగస్టు ఒకటో తారీఖున ఎస్సీ వర్గీకరణ జరగవలసిందని చెప్పినప్పటికీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా ఇప్పటికీ అమలు చేయాలేదని అందుకే ఫిబ్రవరి ఏడవ తారీఖున హైదరాబాద్ మహానగరంలో మందకృష్ణ మాదిగ జరపతల పెట్టిన లక్ష డప్పులు వేల గొంతుల మహాప్రదర్శనకు బీసీలుగా తరలిరావాలని దరువు అంజన్న పిలుపునిచ్చారు.
ఉద్యమకారులు,కవి మోహన్ బైరాగి మాట్లాడుతూ ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ ప్రజాస్వామికమైన డిమాండ్ అని దానిని వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో క్రాంతి కళాబృందం రాష్ట్ర అధ్యక్షులు వెంకటాచారి , లింగంపల్లి రాజలింగం ఉద్యమ కళాకారులు, టి ఎం హెచ్ డి రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండుకూరి రాజు. కొండుకూరి ప్రభుదాస్ మండల అధ్యక్షుడు ఎమ్మార్పీఎస్ ఆకుల నరసయ్య, కళాకారుల బీసీ సంఘం మండల అధ్యక్షులు, కొండుకూరి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# హరిపిరాల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థినిల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన ఉపాధ్యాయుడు

## - పాఠశాల వద్దకు చేరుకొని ఆందోళన చేసిన తల్లితండ్రులు

తొర్రూర్ డివిజన్ జనవరి 29

విద్యాబుద్ధుడు నేర్పించి సమాజంలో మంచి పౌరు లుగా తీర్చిదిద్దవలసిన ఉపాధ్యాయులు కీచకు లుగా మారిపోతున్నారు.. హరిపిరాల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థినిల పట్ల ఓ కిచక ఉపాధ్యాయుడు అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడని బుధవారం విద్యార్థినిల తల్లితండ్రులు పాఠశాల వద్దకు చేరుకొని ఆందోళన చేసారు. ఇదే క్రమంలో కిచక ఉపాధ్యాయుడిని తల్లితండ్రులు గ్రామ ప్రజలు పాఠశాలలోనే దేహశుద్ధి చేసారు.
కిచక ఉపాధ్యాయుని పై అలాగే మరికొంతమంది సిబ్బంది పై చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు డిమాండ్ చేశారు. కిచక ఉపాధ్యాయుడిని స్థానిక తొర్రూర్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఇది ఇలా ఉండగా ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు సిబ్బందిని ప్రభుత్వం వెంటనే బదిలీ చేసి విద్యార్థినిల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్న ఉపాధ్యాయుల పై కఠిన చర్యలు తీసుకొని భవిష్యత్ లో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా జిల్లా అధికారులను తల్లితండ్రులు కోరారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

# జర్నలిస్టులు కట్టుకున్న ఇల్లు వారికే కేటాయించాలి

## జర్నలిస్టుల నిరసనకు మద్దతు పలికిన టిఆర్ఎస్ ,బిజెపి ,వామపక్ష పార్టీలు ప్రజా సంఘాలు!




జనసముద్రం న్యూస్ (హుజురాబాద్)
కరీంనగర్ ప్రతినిధి మట్టేల సంపత్ జనవరి 29): మా ఇల్లు మాకే కావాలి అనే నినాదంతో హుజురాబాద్ జర్నలిస్టులు చేపట్టిన నిరసన కార్యక్రమాలు బుధవారం మూడవ రోజుకు చేరింది. హుజరాబాద్ ప్రెస్ క్లబ్ నుంచి ప్రారంభమైన ర్యాలీ ప్రభుత్వ ఆసుపత్రి మీదుగా అంబేద్కర్ చౌరస్తా వద్దకు చేరుకుంది. మా ఇల్లు మాకు కావాలంటూ జర్నలిస్టులు పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ చేశారు అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహానికి ప్రజా సంఘాల నాయకులతో కలిసి జర్నలిస్టులో వినతి పత్రం అందజేశారు.
ఈ సందర్భంగా పలువురు ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ హుజురాబాద్జర్నలిస్టులకు గత ప్రభుత్వం కేటాయించినస్థలంలోకట్టుకున్నఇళ్లనువారికేకేటాయించాలని ప్రజాసంఘాల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జర్నలిస్టులో సమస్యను పరిష్కరించడంలో ప్రభుత్వం ఎందుకు కాలయాపన చేస్తుందని వారు ప్రశ్నించారు ప్రజా సమస్యలపై ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉండి కథనాలు ప్రచురించే జర్నలిస్టులకే సమస్యలు తలెత్తితే సామాన్యుల పరిస్థితి

# గాంధీ భవన్ లో మంత్రివర్యులు కోమటిరెడ్డిని కలిసిన బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్ నాయకులు

## కోమటిరెడ్డి రాష్ట్ర రోడ్లు- భవనాల శాఖ మరియు సినిమాటోగ్రఫీ వెంకటరెడ్డిని బర్రె జహంగీర్

జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి
భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ మున్సిపల్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బి మహేష్ కుమార్ గౌడ్ ఆదేశం సారం కార్యకర్తలకు ప్రజలకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో సమస్యలపై ప్రత్యక్షంగా నేరుగా వారి వారి సమస్యలను ప్రతినెల బుధవారము కలవాలని కార్యక్రమంలో భాగంగా గాంధీ భవన్ లో కలిశారు. గాంధీ భవన్ లో మంత్రుల ముఖాముఖి కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ముఖాముఖి కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కలిసారు. ఈసందర్భంగా వారు ఏకాంతంగా పలు విషయాలపై చర్చించారు. గత ప్రభుత్వంలో



కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలపై చోటు చేసుకున్న పరిణామాలపై వారు సుదీర్ఘంగా చర్చించారు. కార్యకర్తలకు అండగా నిలిచేందుకు సూచనలు చేసు కున్నారు. అదేవిధంగా భువనగిరి అభివద్ధిపై పలు అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి, అందుకు తగు కార్యాచరణ ప్రణాళికలను రూపొందించి అభివృద్ధి కోసం కృషి చేయాలని కోరారు. ఇటీవల ప్రజాపాలన ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ కమిటీ సభ్యులను ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో భాగస్వామ్యం కల్పించి, ఇందిరమ్మ కమిటీ సభ్యుల ద్వారా నియామకం జరిగేలా ప్రాధాన్యత కల్పించాలని ఈసందర్భంగా మంత్రి కోమటిరెడ్డి ని కోరారు. ఈకార్యక్రమంలో పిట్టల బాలరాజ్ రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి,హీరేకార్ శ్రీనివాస్ చామల యువసేన జిల్లా అధ్యక్షులు, సుబ్బురు సిద్దేశ్ యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# అవకాశవాద రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ కాంగ్రెస్

## బిజేపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ



చొప్పదండి(జనసముద్రం న్యూస్):
రాష్ట్రంలో అవకాశవాద రాజకీయాలకు కాంగ్రెస్ కేరాఫ్ అడ్రస్ గా మారిందని బిజెపి కరీంనగర్ జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ అన్నారు. ఈ సందర్భంగా చొప్పదండి పట్టణ అధ్యక్షులు చిల్ల శ్రావణ్ ఆధ్వర్యంలో బుధవారం చొప్పదండిలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అనేక మంది మరణాలకు కారణమైన నక్సల్ భావజలమైన గద్దర్ కు పద్మశ్రీ ఎలా ఇస్తామని ప్రశ్నించిన కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ గారి దిష్టి బొమ్మను కాంగ్రెస్ నాయకులు దహనం చేయడం సరైనది కాదని, పద్మశ్రీ పురస్కారాలు ఎవరికి ఇవ్వాలో చెప్తే తెలుసుకునే పరిస్థితుల్లో బిజెపి లేదని, గద్దర్ ప్రజల శ్రేయస్సు కోసమో లేదా ఏ రంగంలో సేవలు అందించారో కాంగ్రెస్ నాయకులు సమాధానం చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఇకనైనా కాంగ్రెస్ నాయకులు ఇలాంటి పనులు మానుకోవాలని హితవు పలికారు. ఈ సమావేశంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ గుండేటి శివశంకర్, నాయకులు బత్తినీ ప్రశాంత్, మంచికట్ల మల్లేశ్, చల్ల అనూష్, స్వర్గం కళ్యాణ్, చీకటి పవన్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా నియమాలకు కట్టుబడి ఉండాలి.ప్రతిస్పందనగా డ్రైవ్ చేయండి

## -రాచకొండ సిపి సుధీర్ బాబు ఐపిఎస్








మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జనవరి.29)
జనసముద్రం న్యూస్ ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని పలు ఇంజనీరింగ్ కళాశాలలో ఒక మెగా ఈవెంట్ "రోడ్ సేఫ్టీ మంత్ -2025" లి ను రాచకోండ పోలీస్ కమిషనరేట్ నిర్వహించింది.రోడ్ సేఫ్టీ మంత్ 2025.ఏస్ ఇంజనీరింగ్ కాలేజీలో జరిగిన ఈ కార్యక్రమం,ఏస్ ఇంజనీరింగ్ కాలేజీ,విగ్నాన్ ఉమెన్స్ ఇంజనీరింగ్ కాలేజీ మరియు సంస్కృతి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులను,కళాశాల బస్సు డ్రైవర్లు,ఆటో డ్రైవర్లు మరియు శ్రీనివాసా పర్యటనలు మరియు ప్రయాణాల నుండి డ్రైవర్లతో పాటు తీసుకువచ్చింది.ఈ రహదారి భద్రతా శిక్షణా అవగాహన సెషన్లో సుమారు 1200 ప్లస్ పాల్గొంది.కీ డిగ్నిటరీస్,డిసిపి రోడ్ సేఫ్టీ కె మనోహర్,డిసిపి ట్రాఫిక్ -1ఎస్.మల్లా రెడ్డి,మరియు డిసిపి ట్రాఫిక్- II వి శ్రీనివాసులు,తెలివైన ఆలోచనలను పంచుకున్నారు.మరియు డ్రైవింగ్ చేసేటప్పుడు విద్యార్థులకు తమ ప్రియమైనవారిని గుర్తుంచుకోవాలని సలహా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రోడ్ యాక్సిడెంట్ బాధితుల తల్లిదండ్రులు కూడా ఉన్నారు.వారు తమ అనుభవాలను పంచుకున్నారు.మరియు రహదారి భద్రతకు ప్రాధాన్యత ఇవ్వమని ప్రేక్షకులను కోరారు.రహదారి భద్రతను నిర్ధారించడంలో డ్రైవర్లు మరియు విద్యార్థుల కీలక పాత్రను పోలీసు కమిషనర్ జి.సుధీర్ బాబు,ఐపిఎస్ నొక్కి చెప్పారు.ప్రమాదాలను నివారించడంలో పోలీసులకు మద్దతు ఇస్తూ "ట్రాఫిక్ యోధులు" కావాలని ఆయన వారిని ప్రోత్సహించారు.వివిధ భద్రత సమస్యలపై అవగాహనను ప్రోత్సహించడంలో రాచకోండ సెక్యూరిటీ కౌన్సిల్ చేసిన ప్రయత్నాలను కమిషనర్ ప్రశంసించారు. అతను బాధ్యతాయుతమైన ప్రవర్తన యొక్క ప్రాముఖ్యతను నొక్కిచెప్పాడు.విద్యార్థులు మరియు డ్రైవర్లు నడుస్తున్నప్పుడు,సైక్లింగ్ లేదా రహదారిపై స్వారీ చేసేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని కోరారు.ఇంకా,అతను రహదారి భద్రతా నిబంధనలకు కట్టుబడి ఉండటానికి ప్రతి ఒక్కరి నుండి ప్రతిజ్ఞ చేసిన నిబద్ధతను తీసుకున్నాడు.ఈ సామూహిక ప్రయత్నం అందరికీ రోడ్లు సురక్షితంగా ఉంటుందని హైలైట్ చేసింది.కమిషనర్ ఏస్ ఇంజనీరింగ్ కళాశాల నిర్వహణ యొక్క మద్దతును అంగీకరించారు.మరియు ట్రాఫిక్ మార్షల్స్ యొక్క స్వచ్ఛంద సేవలను మెచ్చుకున్నారు మరియు సజీవంగా చేశాడు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో చీఫ్ కోఆర్డినేటర్ ఎంఎస్ సావిత్రి ముథయాలా,రోడ్ సేఫ్టీ-కోఆర్డినేటర్లు ఎం ఆర్. ఘట్కేసర్ మరియు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు.అదనంగా,ఈ కార్యక్రమంలో అర్చన మరియు ఇన్స్పెక్టర్ భిక్షపతి ముఖ్యమైన పాత్రలు పోషించారు.

# ఆపరేషన్ స్మైల్ : బాల కార్మికులను పనిలో పెట్టుకుంటే కఠిన చర్యలు:






జనసముద్రం న్యూస్ భీమారం జనవరి 29 : రామగుండం పోలీస్ కమిషనర్ రేట్ పరిధిలోని భీమారం పోలీస్ స్టేషన్ పరిధిలో ఆపరేషన్ స్మైల్ కార్యక్రమంలో భాగంగా బడి బయట ఉన్న పిల్లలను గుర్తించి బడిలో చేర్పించారు, భీమారం ఎస్సై కే శ్వేత మాట్లాడుతూ రామగుండం కమిషనర్ పరిధిలో ఆపరేషన్ స్మైల్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు బాల కార్మికులను గుర్తించడం చదువు మానేసి ఇంటి దగ్గర ఉంటున్న విద్యార్థులను ఐదుగురు విద్యార్థులను గుర్తించి జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించినట్టు, బాల కార్మికులను ఎవరైనా పనిలో పెట్టుకుంటే కఠిన చర్యలు తీసుకోబడతాయి అన్నారు ఈ కార్యక్రమంలో జైపూర్ ఎస్సై నాగరాజు, చైల్డ్ వెల్ఫేర్ ఆఫీసర్ ఇందిరా, లేబర్ ఆఫీసర్ సత్యనారాయణ, పోలీస్ సిబ్బంది జగన్మోహన్ గౌడ్, గోవింద్ సింగ్, మహేష్ బాబు, మనిషా, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వరరావు, సీఆర్పీ సాగర్ పాల్గొన్నారు

# చదువుతోపాటు పాటు క్రీడలను ప్రొత్సహించాలని, క్రీడలలో కూడా విద్యార్థులు రాణించాలని

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా
జనసముద్రం న్యూస్ 28:
చదువుతోపాటు పాటు క్రీడలను ప్రొత్సహించాలని, క్రీడలలో కూడా విద్యార్థులు రాణించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతం అన్నారు.
బుధవారం హకీంపేట్ లోని తెలంగాణ స్టేట్ స్పోర్ట్స్ స్కూల్ ను జిల్లా కలెక్టరు గౌతం సందర్శించారు.ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ స్పోర్ట్స్ స్కూల్ లో రాకెట్ క్రీడలను ప్రవేశపెట్టి ఆ దిశగా విద్యార్థులను ప్రోత్సహించాలని స్కూల్ స్పెషల్ ఆఫీసర్ కు సూచించారు. టెన్నిస్, బ్యాడ్ మెంటన్, టేబుల్ టెన్నిస్ వంటి రాకెట్ క్రీడలను తెలంగాణ స్టేట్ స్పోర్ట్స్ స్కూల్ లో స్పెషల్ ఆఫీసర్ కు కలెక్టరు సూచించారు. స్కూలులో ఎంత మంది విద్యార్థులు ఉన్నారని, వారికి విద్యతోపాటు క్రీడలను ఏవిధంగా నేర్పిస్తూన్నారని అడిగి తెలుసుకున్నారు. స్కూలులో గల విద్యార్థుల తరగతి గదులు, క్రీడల ప్రాక్టీస్ హాలులను, గ్రౌండ్స్, డైనింగ్ హాల్, కలియ తిరిగి పరిశీలించారు. విద్యార్థులకు అందించే మెనూ చార్టును పరిశీలించి





మెనుప్రకారం విద్యార్థులను భోనజం అందిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. క్రీడల ప్రాక్టీస్ హాల్ లో పరికరాలను పరిశీలించి వాటి గురించి అడిగి తెలుసకున్నారు. ఓపెన్ గ్రౌండ్స్ లలో వీక్షకులకు సిట్టింగ్ ఏర్పాట్లు చేయాలని సూచించారు.
తెలంగాణ స్టేట్ స్పోర్ట్స్ స్కూల్ స్పెషల్ ఆఫీసర్ సుధాకర్ రావు ప్రస్తుతం స్కూల్ లో 4 వతరగతి నుండి 12వ తరగతి వరకు 430 మంది విద్యార్థులు ఉన్నారని, ప్రతి సంవత్సరం 40 మంది విద్యార్థులను అడ్మిషన్ తీసుకోవడం జరుగుతుందని కలెక్టరుకు తెలియజేసారు. ఉదయం 10 గంటల నుండి 3 గంటల వరకు క్లాసులు జరుగుతాయని, ఉదయం సాయంత్రం క్రీడల ప్రాక్టీసు ఉంటుందని తెలిపారు. మెడికల్ రూంలో మెడికల్ ఆఫీసర్, మెడిసిన్,ఫిజియోథెరపి అందుబాటులో ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లాయువజన క్రీడల అధికారి గోపాల్ రావు, స్కూల్ ప్రిన్సిపల్ ప్రకాష్, మెడికల్ ఆఫీసర్ ప్రేమ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# తమిళనాడులో రౌండ్ టేబుల్ సమావేశం జాతీయ అధ్యక్షులు

## మంగళ పెల్లి హుస్సేన్, ప్రేమ్మసాని వెంకటరత్నం, గోపాల్ రాజ్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ జనవరి 29
మహబూబబాద్ జిల్లా తమిళనాడు జనవరి 29 చెన్నై సెంటర్ సిటీ మంగళవారం సంగీత రెస్టారెంట్ హెూటల్లో నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు మంగళ పెల్లి హుస్సేన్ పుష్పగుచ్ఛం ఇచ్చి నియామక పత్రం ఇవ్వడం జరిగింది,కార్యవర్గ సభ్యుడు ప్రేమ సాని వెంకటరత్నం, గోపాలరాజు , తమిళనాడు లీగల్ అడ్వైజర్, రవీంద్రావు చెన్నై సోషల్ సర్వీస్ మెంబెర్స్ ఈరోజు వారిని నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ లోకి తీసుకోవడం జరిగింది, అనంతరం వారికి సన్మానంతో సత్కరించడం జరిగింది,రౌండ్ టేబుల్ మీట్టింగ్ లో అనేక విషయాలు వారితో చేర్చిరారు, విద్యార్థులకు ప్రజలకు సేవలు చేయడం వారికి హక్కులు కాపాడడం చట్టాలపై అవగాహన కల్పించడం, మహిళలపై జరుగుతున్న దాడులు వినియోగదారుల చట్టాలు, విద్యకు చట్టాలు, గురించి చర్చించడం జరిగింది, అనంతరం క్యాలెండర్ ఆవిష్కరణ అనంతరం అధ్యక్షుడు మంగళపల్లి హుస్సేన్ ను సత్కరించడం జరిగింది, వారు చేస్తున్న సేవలు గుర్తించి ఈరోజు ఘనంగా సత్కరించడం జరిగింది, ఈ కార్యక్రమంలో పాక ధర్మేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు,

# వికలాంగులకు పంచాయితీ మున్సిపాలిటీ స్థానిక సంస్థ ఎన్నికల్లో రిజర్వేషన్లు

## కల్పించాలి :మేకల అశోక్ కుమార్ ముదిరాజ్

శేరిలింగంపల్లి జనవరి 29 జనసముద్రం
తెలంగాణ దివ్యాంగుల సమైక్య సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మేకల అశోక్ కుమార్ ముదిరాజ్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ వికలాంగులను కేవలం పింఛన్ కే పరిమితం చేస్తూ వికలాంగులు అంటే దేనికిపనికిరానివారిగాగుర్తిస్తున్నారని వికలాంగులను కేవలం ఓటు బ్యాంకుకే వాడుకుంటున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిసిసి అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ వికలాంగుల కార్పొరేషన్ ఛైర్మెన్ వీరయ్య అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచిపోయిన వికలాంగులకు చేసింది ఏమీ లేదని ఇప్పటికైనా ఇచ్చిన హామీలను నెరవేర్చాలని పంచాయతీ మున్సిపాలిటీ స్థానిక సంస్థ ఎన్నికల్లో వికలాంగులకు ఆకాశం కల్పించాలన్నారు. పైసా ఖర్చు లేకుండా



ఏఐసీసీమానిఫెస్టోహమీతో25538మందివికలాంగులకు (12769 మహిళా వికలాంగులను కలిపి) రాజకీయ నాయకత్వ అవకాశాలు కల్పించాలని కోరుతూ.ఏఐసీసీ మ్యానిఫెస్టోలో 2024 పేజీ 8/8 వికలాంగులకు స్థానిక సంస్థల్లో ప్రాతినిధ్యం (ఛత్తీస్ ఘడ్, రాజస్థాన్ లో) అమలుమాదిరిగా కల్పిస్తాం అని పేర్కొన్నారు. ఛత్తీస్ గడ్ రాజస్థాన్ అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వాలు జారీ చేసిన గజిటెడ్ అధికార ప్రతులను తెప్పించాము. ఛత్తీస్గఢ్ లో ( Act 20 of2019)ప్రతిపంచాయితీలోఇద్దరు వికలాంగులను (1పురుష-1స్త్రీ)నామినేట్చేయాలనీఅదేశాలున్నాయి రాజస్థాన్లో(Act 4/2021) ప్రతి మున్సిపాలిటీలో ఒక వికలాంగున్ని సభ్యునిగా నామినేట్ చేయాలని అదేశాలు ఉన్నాయి.
తెలంగాణలో పంచాయతీ ఎన్నికల ప్రక్రియ ప్రారంభం కానుంది. కావున ఏఐసీసీ ఇచ్చిన హామీ మేరకు ఛత్తీస్గఢ్ మాదిరిగా తెలంగాణలో దాదాపు 12500 పైన గ్రామ పంచాయితీలో ఇద్దరు ( స్త్రీ, పురుష) చొప్పున 25538 వికలాంగులను నామినేట్ చేయమని విజ్ఞప్తి. చేస్తున్నామన్నారు.

# రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచిన రుక్మాపూర్ సైనిక

## పాఠశాల విద్యార్థి అక్షయ్



చొప్పదండి(జనసముద్రం న్యూస్):
తేది:29.01.2025 జనవరి చివరి వారంలో జరిగిన రాష్ట్రస్థాయి రోలర్ స్కెటింగ్ లో రోడ్ రేసింగ్ విభాగంలో రజత పతకం మరియు రింక్ స్కెటింగ్ విభాగంలో కాంశ్య పతకం గెలుచుకొన్న చొప్పదండి మండల కేంద్రంలో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల సైనిక పాఠశాల రుక్మాపూర్ కు చెందిన 12వ గ్రేడ్ విద్యార్థి ఆర్. అక్షయ్, ఆటలో తన సత్తా చట్టాడు. ఈ విద్యార్థినిని పాఠశాల డైరెక్టర్ కర్నల్ కేసీ.రావు, ప్రిన్సిపల్ జి.కాళహస్తి, మరియు వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ ప్రమోద్ రాజు, ఫిజికల్ డైరెక్టర్ ఇనాక్ బాలసుందర్రావు, పీటి విక్రమ్ మరియు సిబ్బంది అభినందించారు.

# భువనగిరిలో అర్హులైన 2000 మందికి ఇంటి నివేశన స్థలాలు ఇండ్లు మంజూరు చేయాలి

యాదాద్రి భువనగిరి జిల్లా (జనవరి.29) జనసముద్రం న్యూస్ భువనగిరి మండలం హనుమాపురం ప్రభుత్వ భూమి 76 ఎకరాలు ఇంటి నివేశన స్థలాలకు కేటాయించాలని కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు నిరసన ధర్నాకు సిపిఐ పిలుపు.భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ భువనగిరి మండల మరియు పట్టణ సమితిల సమావేశం బుధవారం రోజున బబ్బురి అంజమ్మ అధ్యక్షతన భువనగిరిలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో జరిగింది.ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్ ప్రసంగిస్తూ 5 సంవత్సరాలుగా భువనగిరి పట్టణంలో నిరుపేదలు ఆయా కూలి పనులు చేసుకొని కుటుంబాలను పోషించుకుంటున్నారని,ఇంటి నివేశన స్థలాలు ఇండ్లు ఇవ్వాలని ప్రభుత్వానికి విన్నవించుకున్న ఫలితం లేదు.డబుల్ బెడ్ రూమ్ ఆందోళన సందర్భంగా అధికారులు అప్పటి కలెక్టర్ నివాసాలు లేని వారు ఎంతమంది ఉన్నారో సర్వే చేయించారని అశోక్ గుర్తు చేశారు.అర్హుల జాబితా సుమారు 2000 మంది జాబితా తయారు చేశారని



వారందరికీ స్థలాలు ఇల్లు ఇస్తామని హామీ ఇచ్చి ఉన్నారని గుర్తు చేశారు.కానీ ఇప్పటికీ రాలేదు.ఈ విషయాన్ని స్థానిక ఎమ్మెల్యేకి పలుసార్లు విన్నవించాం.అలాగే ఆగస్టులో పలు పట్టణ సమస్యలు పరిష్కరించాలని భువనగిరి పురపాలక సంఘ కార్యాలయం ముందు పట్టణ కార్యదర్శి రమేష్ దీక్ష నిర్వహించడం జరిగింది.

అయినప్పటికిని కూడా ఎమ్మెల్యే స్పందన లేదు.శాసనసభ,పార్లమెంట్ ఎన్నికలలో సిపిఐ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీని బలపరిచి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి మా పార్టీ ఓట్ల మార్పిడి చేయడం కీలక పాత్ర వహించినదని తెలిపారు.

ఎమ్మెల్యే ఈ విషయాలన్నింటినీ మర్చిపోయి పార్టీ చేస్తున్న విజ్ఞాపన పత్రాలతో పాటు నాయకత్వాన్ని గుర్తించకపోవడం,మాట్లాడకపోవడం లాంటి విషయాలపై సమావేశం ఆందోళన వ్యక్తం చేసింది.వీటన్నింటినీ పరిష్కరించాలని ఫిబ్రవరి 5 వ తేదీ బుధవారం రోజున భువనగిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు ఉదయం 11 గంటలకు నిరసన ధర్నా నిర్వహించాలని సమావేశం నిర్ణయించింది.ఈ సమావేశంలో మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షులు సోమన సబిత,సిపిఐ భువనగిరి పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్,భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు దాసరి లక్ష్మయ్య,కౌన్సిల్ సభ్యులుబద్దంవెంకటరెడ్డి,షర్ఫుద్దీన్,చిక్క బిక్షపతి, కూరాకుల అబ్బులు,ఎస్కే అమీర్,బబ్బురి అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## లంచం తీసుకుంటూ పట్టుబడిన పశువైద్యాధికారి



ఖానాపూర్ నియోజకవర్గం
జనసముద్రం న్యూస్ జనవరి 29

ఉట్నూర్ మండలంలోని శామ్ పూర్ వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ పశువైద్యల డాక్టర్ రాథోడ్ రమేష్ ఏసీబీ వల కు చిక్కాడు బుధవారం 15వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ఏసిబి అధికారులు అదుపులోకి తీసుకొని రికార్డులను పరిశీలించారు. డ్యూటీ సర్టిఫికెట్ కోసం లంచం డిమాండ్

ఉట్నూర్ మండలం ఉదయ నాయక్ తండాలో పశు సంవర్ధన శాఖ అసిస్టెంట్ ఉద్యోగిగా పనిచేసిన జుగ్నాక మాధవ్ ఇటీవల బదిలీ అయ్యారు. తన ఉద్యోగ విధులకు సంబంధించి రెండు నెలల డ్యూటీ సర్టిఫికెట్ కు జారి కోసం వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ రాథోడ్ రమేష్ ను సంప్రదించారు. ఇందుకు15 వేలు ఇస్తేనే సర్టిఫికెట్ జారీ చేస్తానని చెప్పారు. దీంతో మాధవ్ ఏసిబి అధికారులకు ఆశ్రయించారు. ఆయన కుమారుడు జుగ్నక గంగాధర్ ద్వారా 15 వేలు లంచం ఇస్తుండగా అసిస్టెంట్ సర్జన్ రాథోడ్ రమేష్ ను ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండర్ గా పట్టుకున్నారు.

## ఎన్టీఆర్ కలవడమే నా కూతురి చివరి కోరిక



(జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి జనవరి 29 హుజూరాబాద్) తన అభిమాన హీరో జూనియర్ ఎన్టీఆర్‌ను కలవాలని తెలంగాణలోని కరీంనగర్ జిల్లా హుజూరాబాద్‌కు చెందిన ఓ క్యాన్సర్ పేషెంట్ కోరుకుంటోంది. ఆస్పత్రి బెడ్‌పై ఉన్న తన కూతురి చివరికోరికను తీర్చాలంటూ ఆమె తల్లి మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి లేఖ రాశారు. 'నా కూతురు స్వాతి బ్లడ్ క్యాన్సర్ పేషెంట్. ఎన్టీఆర్‌ను కలిసి మాట్లాడటమే తన చివరి కోరిక. దయచేసి ఆయన్ను కలిపించండి' అని తల్లి రజిత రాసిన లేఖ రాసింది

## నేషనల్ లెవెల్ టెన్నికోట్ జూనియర్ ఛాంపియన్ షిప్ పోటీలకు ఎంపికైన రుక్మాపూర్ సైనిక పాఠశాల విద్యార్థి కె.బలరాం




కరీంనగర్(జనసముద్రం న్యూస్):
కరీంనగర్ లోని సెయింట్ అల్ఫోన్స్ పాఠశాలలో జరిగిన టెన్నికోట్ రాష్ట్ర స్థాయి పోటీలలో రానించి,జనవరి 29వ తేదీ నుండి ఫిబ్రవరి 3వ తేదీ వరకు చెన్నైలో జరిగే నేషనల్ లెవెల్ టెన్నీకోట్ జూనియర్ ఛాంపియన్ షిప్ పోటీలకు చొప్పదండి మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల సైనిక పాఠశాల రుక్మాపూర్ కు చెందిన 12వ గ్రేడ్ విద్యార్థి మాస్టర్ కె.బలరాం ఎంపికయ్యాడు. ఈ విద్యార్థినిని పాఠశాల డైరెక్టర్ కర్నల్ కేసీ.రావు, ప్రిన్సిపల్ జి.కాళహస్తి, మరియు వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ ప్రమోద్ రాజు, ఫిజికల్ డైరెక్టర్ ఇనాక్ బాలసుందర్రావు, పీటి విక్రమ్ మరియు సిబ్బంది అభినందించారు.

## గద్దర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బండి సంజయ్ క్షమాపణ చెప్పాలి మాల మహానాడు అధ్యక్షులు కునమల్ల చంద్రయ్య



చొప్పదండి(జనసముద్రం న్యూస్):
ప్రజా యుద్ధనౌక ప్రజా నాయకుడు గద్దర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి కరీంనగర్ పార్లమెంటు సభ్యులు ఎన్ని సంజయ్ తక్షణమే క్షమాపణ చెప్పాలని మాల మహానాడు మండల శాఖ అధ్యక్షులు కున మల్ల చంద్రయ్య అన్నారు మేరకు చొప్పదండిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు గద్దర్ సామాజిక సమస్యలపై పోరాటం చేసి ప్రజల్లో చైతన్యం తీసుకొని వచ్చారని అన్నారు తెలంగాణ ఉద్యమంలో ముందుండి రథసారధిగా ఉద్యమాన్ని నడిపించారని ఆయన పాటలతో ఉద్యమం తారాస్థాయికి చేరిందని అన్నారు గద్దర్ చేసిన కృషికి భారతరత్న ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు




## మౌని అమావాస్య సందర్భంగా దివ్య క్షేత్రం భద్రాద్రి లో పిత్రు కార్యాలు నిర్వహించిన యాత్రిక భక్తులు ముందు పెద్దలు తరువాతే పెరుమాళ్ళు





జనసముద్రంజనవరి 29
బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా.

మౌని అమావాస్య నాడు పితృదేవతలను ఆరాధించడం భారతీయసంస్కృతిలోఅనాదిగాజరుగుతున్నసాంప్రదాయం . ఈ ప్రక్రియలో భాగంగానే ప్రయాగరాజులో త్రివేణి సంగమం వద్ద బుధవారంమౌని అమావాస్యనాడు కోట్లాదిమంది ప్రజలు త్రివేణి సంగమంలో అమృత స్నానాలు ఆచరించి. విశేష పూజలు ఆచరించారు. అనంతరం పితృదేవతలకు తిలతర్పణాలు, పిండ ప్రదానాలు,హిరణ్య శ్రాద్ధాలు, ఆచరించారు. దివ్య క్షేత్రం భద్రాద్రిలో కూడా మౌని అమావాస్య నాడు పెద్ద సంఖ్యలో భక్తులు పవిత్ర గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించి తమ పితృదేవతలకు పిండ ప్రదానాలు చేశారు. ముందుగా పెద్దలకు అనంతరం పెరుమాళ్ళకు పూజలు నిర్వహించే సాంప్రదాయం మనది. పితృ ముక్తి క్షేత్రమైన భద్రాచలంలో గోదావరి స్నాన ఘట్టాల వద్ద మౌని అమావాస్య సందర్భంగా భక్తులు విశేష పూజలు నిర్వహించారు. ప్రయాగ్ రాజ్ కుంభమేళాలో ఈరోజు జరిగిన అపశృతిలో మృతి చెందిన వారి ఆత్మలకు శాంతి కలగాలనిభక్తులుసీతారామచంద్రస్వామివారినిప్రార్థించారు

## 6వ వార్డులోని పలు సమస్యలపై మున్సిపల్ కమీషనర్ కు వినతిపత్రం అందజేత

చొప్పదండి(జనసముద్రం న్యూస్):
మున్సిపల్ పరిధిలోని 6వ వార్డులో డ్రైనేజ్ మరియు సిసి రోడ్లు మరియు వీధి దీపలు సరిగా లేకపోవడం వలన వార్డ్ ప్రజలు పలు ఇబ్బందులు ఎదురుకుంటున్నారు అలాగే మురికి కాలువలు శుభ్రం చేయకపోవడం వలన వార్డ్‌ప్రజలుదోమలబెడదతోఅనారోగ్యల పాలవుతున్నారు, ఇలాగే ఏన్నో సందర్భాలలో ఇంతకుముందు ఉన్న కమిషనర్ లకు కూడా వినతిపత్రాలు అందజేయడం జరిగింది కానీ చర్యలు తీసుకోలేదు, పాలకులు అభివృద్ధి పథకాల పేరుతో శిలా పలకం కూడా నిర్మించారు కానీ అభివృద్ధికీ నోచుకోక పోవడం వలన ఇప్పుడు ఆ శిలపాలకం కూడా శితిలా వ్యవస్థలో ఉంది కావున మున్సిపల్ కమిషనర్ వెంటనే స్పందించి మా ఆరవ వార్డు సమస్యలను పరిష్కరించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన




సంఘం మండల ప్రధాన కార్యదర్శి కళ్లేపల్లి అరవింద్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు పాలూరి ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు కళ్లేపల్లి అజయ్ బాబు, చిట్టిపాక విక్రమ్, పాలూరి లిఖిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందించాలి -బిఆర్ఎస్ డిండి మండల నాయకులు మల్లేష్ నాయక్



(జనసముద్రం న్యూస్): జనవరి 29: డిండి:
అర్హులైన ప్రజలందరికి ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు,రైతు భరోసా, ఇందిరమ్మ చేయూత,ఆసరా పెన్షన్లు,మహాలక్ష్మి,యువ వికాసం వంటి ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రజలందరికి వర్తింపజేయాలనీ నల్లగొండ జిల్లా డిండి మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ మండల నాయకులు మూడావత్ మల్లేష్ నాయక్ బుధవారం ఒక ప్రకటనలో అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులై ఉండి ఎంపిక చేసిన జాబితాలో పేరులేని వారందరి నుండి దరఖాస్తులు స్వీకరించి అర్హుల జాబితాలో చేర్చాలని కోరారు.ప్రజాపాలన పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలను పక్కాగా అమలు చేయాలనీ డిమాండ్ చేశారు.జాబితాలో ఎంపికైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు,రైతుభరోసా కల్పించాలని,అర్హులైనవారికి గ్రామసభల్లో దరఖాస్తు చేసుకున్న వారందరికీ అర్హుల జాబితాలో అవకాశం కల్పించాలని కోరారు. పార్టీలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు పారదర్శకంగా అందించాలని,అర్హులైఉండి జాబితాలో పేరులేని,దరఖాస్తు చేసుకున్న వారందరికీ అవకాశం కల్పించాలని కోరారు.గ్రామాల్లో మొదటి ప్రాధాన్యతగా బడుగు బలహీన వర్గాలకు చెందిన ఎస్సి,ఎస్టీ,బీసీలతో పాటు అగ్రకులాల పేదలకు సంక్షేమ పథకాలు అందించాలని అన్నారు.

## గ్రామంలోని భూముల కబ్జాపై ఫిర్యాదు చేసిన పట్టించుకొని అధికారులు తహసీల్దార్ కు ఫిర్యాదు చేసిన గర్రెపల్లే గ్రామస్తులు..



(జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి జనవరి 29)
సైదాపూర్:కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం గర్రేపల్లి గ్రామంలోని స్థానిక పోచమ్మ ఆలయం వద్ద ఉన్న భూమిని ఓ కుటుంబం అక్రమంగా ఆక్రమించుకుంటున్నారని గర్రెపల్లి గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. కబ్జాకు గురవుతున్న భూమిపై సైదాపూర్ తహసిల్దార్ కు గ్రామస్తులు బుధవారం ఫిర్యాదు చేసినట్లు చెప్పారు.అయితే ఆ భూమి గ్రామ కంటానికి సంబంధించిందని,ఇప్పటికే సర్వేయర్ కొలతలు వేసి తమకు చెప్పారని అన్నారు.అయితే సర్వేర్ చెప్పినప్పటికీ గ్రామస్తులు ఆధారాలు చూపించినప్పటికీ సదరు తహసిల్దార్ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని,దీనిపై గ్రామస్తుల నుండి తీవ్ర వ్యతిరేకత వస్తుందాన్నారు.ఇప్పటికైనా కబ్జా చేయాలనుకుంటున్న వారిపై తగు చర్యలు చేపట్టాలని గ్రామస్తులు రెవిన్యూ అధికారులను కోరుతున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం భూములు కబ్జా కాకుండా చర్యలు చేపడుతుంటే అధికారులు మాత్రం సరైన విధంగా స్పందించడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వేముల కొమురయ్య,మోకిడి తిరుపతి,తిప్పిరిశెట్టి మహేష్,మోకిడి శ్రీనివాస్,కౌడగాని కిషన్ రావు,అమరగొండ రాజయ్య, వేముల చందు,వేముల రమేష్,వేముల నాగార్జున్,బెల్లి శ్రీధర్,మోకిడి తిరుపతి,తదితరులు పాల్గొన్నారు.




Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram